APTEL 2009/31957

# నీలగిరి వార్త


మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 01-02-2025 | సంపుటి : 15 | సంచిక : 197 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేష్



కత్తుల బోనులో మున్సిపాలిటీ..

2లో



ఆపరేషన్ విజయవంతమైంది, కానీ రోగి మరణించింది..

2లో

# కేసీఆర్ కొడితే మామూలుగా ఉండదు

- గట్టిగా కొట్టడం అలవాటు
- కాంగ్రెస్ ఏడాది పాలనలోనే రాష్ట్రం దివాళా
- అప్పడే కరెంట్ కోతలు..నీటి సమస్యలు
- ప్రాజెక్టులను పూర్తిగా పండబెట్టారు
- గురుకులాల్లో పురుగుల అన్నం పెడుతున్నారు
- కాంగ్రెస్ వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారు
- నేను చెప్పినా వినకుండా కాంగ్రెస్‌కు ఓటేసి అనుభవిస్తున్నారు
- జహీరాబాద్ బిఆర్ఎస్ నేతల భేటీలో కెసిఆర్ ఘాటు వ్యాఖ్యలు





**గజ్వేల్- నీలగిరివార్త :** తాను కొడితే మామూలుగా ఉండదని.. గట్టిగా కొట్టడం తన అలవాటని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. ఈ మేరకు ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌లో బిఆర్ఎస్ నేతల సమావేశంలో బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. జహీరాబాద్ బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా లేరన్నారు. గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నానని అన్నారు. తాను ఎన్నో ప్రభుత్వాలను చూశానని.. ఇలాంటి ప్రభుత్వాన్ని మాత్రం చూడలేదన్నారు. ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, కాంగ్రెస్ వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారన్నారు. తాను చెప్పినా ప్రజలు వినలేదని.. అత్యాశకు పోయి కాంగ్రెస్‌కు ఓటేశారన్నారు. రైతుబంధుకు రాం రాం.. దళితబంధుకు జై భీం చెబుతారని తాను ఎన్నికల సమయంలోనే చెప్పానని గుర్తు చేశారు. ఏ ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ సోషల్ మీడియాలో ఓటింగ్ పెట్టారన్నారు. ఇప్పుడే మన ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే కావాలని ఓట్లు వేశారన్నారు. కాంగ్రెస్ పాలకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని ఆరోపించారు. గురుకులాల్లో చదువు అగమ్యగోచరమైందని.. పురుగుల అన్నం పెడుతున్నారని మండిపడ్డారు. తులం బంగారానికి ఆశపడి కాంగ్రెస్‌కు ఓటు వేశారన్నారు. రాబోయే రోజుల్లో విజయం మనదేనన్నారు. మన విజయం తెలంగాణ ప్రజల విజయం కావాలన్నారు. ప్రత్యక్ష పోరాటాలకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పోరాటం చేస్తే తప్ప ఈ ప్రభుత్వం దిగిరాదన్నారు. ఫిబ్రవరి నెలాఖరులో భారీ సభ పెడుతామని.. బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో

మిగతా 2వ పేజీలో...



## తగిన సమయం అంటే ఎంత?

- తెలంగాణ స్పీకర్‌కు సుప్రీంకోర్టు ప్రశ్న
- పార్టీ ఫిరాయింపులపై సర్వోన్నత న్యాయస్థానం సీరియస్!
- రీజనబుల్ టైమ్ అంటే అసెంబ్లీ గడువు ముగిసే వరకా?

**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :** పార్టీ ఫిరాయింపులు కేసులో తెలంగాణ స్పీకర్ పై సుప్రీం కోర్టు సీరియస్ అయింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత? అంటూ తెలంగాణ స్పీకర్ ను నిలదీసింది. రీజనబుల్ టైమ్ అంటే మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసే వరకా ? అంటూ తెలంగాణ స్పీకర్ ను అడిగింది సుప్రీం కోర్టు. దీంతో తెలంగాణ స్పీకర్‌ను అడిగి

మిగతా 2వ పేజీలో...

# ప్రపంచంలో మూడో ఆర్థికశక్తిగా భారత్

- సామాజిక, ఆర్థిక, రాజకీయ సుస్థిరతతో ఆదర్శం
- వికసిత భారత్ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం
- మూడో టర్మ్‌లో ..మూడురెట్ల వేగంతో అభివృద్ధి
- బడ్జెట్‌లో రైతు, మహిళ, పేద, యువతకు ప్రాధాన్యం
- స్వయంసమృద్ధి, స్వావలంబన దిశగా దేశం పురోగతి
- 370 ఆర్టికల్ రద్దుతో కాశ్మీర్‌లో ప్రశాంత పరిస్థితులు
- 25 కోట్ల మందిని దారిద్ర్యం నుంచి బయట పడేశాం
- 3కోట్ల మంది పేదలకు ఇల్లు నిర్మించబోతున్నాం
- కృత్రిమ మేధ రంగంలో 'భారత ఏఐ మిషన్'
- ప్రయాగ్‌రాజ్ తొక్కిసలాట ఘటన విచారకరం
- పార్లమెంట్‌ను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** సామాజిక, ఆర్థిక, రాజకీయ సుస్థిరతలో ఈ ప్రపంచానికి భారత్ ఆదర్శంగా నిలిచిందని, మన ముందున్న ఏకైక లక్ష్యం.. 'వికసిత్ భారత్' నిర్మాణమే..అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ప్రపంచంలోనే భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలపనున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే తమ ఉద్దేశమని చెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగించారు. భారత సామాజిక చేతనకు మహాకుంభమేళా నిదర్శంగా నిలుస్తోందన్నారు. దేశాభివృద్ధి కోసం వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వ మూడో టర్మ్‌లో మూడు రెట్ల వేగంతో అభివృద్ధి సాగుతోందని


మిగతా 2వ పేజీలో...

## దేశ జీడీపీ 6.3-6.8శాతంగా ఉండొచ్చని అంచనా

- ఆర్థిక పరిస్థితులు మరింత మందకొడిగా ఉండే అవకాశం
- తయారీరంగంలో మందగమనం..
- కార్పోరేట్ పెట్టుబడుల్లో తగ్గుదల
- రబీపంటల దిగుబడిపైనే ఆర్థిక ఊతం ఆధారపడేలా పరిస్థితులు
- పార్లమెంటు ముందుకు ఆర్థిక సర్వే



2లో



## ఆకాశాన్నంటుతున్న బంగారం ధరలు

**ఒక్కరోజే 11వందలు పెరిగి రూ.84,900కి చేరిక**

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** బంగారం ధర పరుగులు పెడుతోంది. పెళ్లిళ్ల సీజన్ మొదలైన వేళ ప్రజలకు షాక్ ఇస్తోంది. పుస్తెలు చేయించడం కూడా కష్టమే అన్న తీరులో ధరలు దౌడు తీస్తున్నాయి. 10 గ్రాముల మేలిమి బంగారం ధర సరికొత్త గరిష్ఠాన్ని నమోదు చేసింది. ఈ ఒక్క రోజులోనే రూ.1100 పెరిగి దేశ రాజధాని ఢిల్లీలో రూ. 84,900కి చేరింది. దేశీయంగా కొనుగోళ్ల మద్దతు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో బంగారం ధరలు రెక్కలు రావడానికి కారణమని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ పేర్కొంది. దేశీయంగా

మిగతా 2వ పేజీలో...

# గట్టిగా కొడతవా! సరిగ్గా నిలబడు చూద్దాం!



- కేసీఆర్‌కు సీఎం రేవంత్ ఘాటు కౌంటర్!
- ఫామ్ హౌస్ లో ఉండి సోది మాట్లాడటం కాదని ప్రజల్లోకిరా!
- అసెంబ్లీకి రా! చర్చ పెడదామని రేవంత్ సవాల్!
- కాంగ్రెస్ శ్రేణులు గాలి ఊదితే కేసీఆర్ కొట్టుకుపోతారు

**బ్యూరో ఛీఫ్ నీలగిరివార్త :** మాజీ సీఎం కేసీఆర్ చెల్లని వెయ్యి రూపాయల నోటు లాంటి వాడని సీఎం రేవంత్ విమర్శించారు. షాద్ నగర్ లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఉదయం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. కేసీఆర్ గట్టిగా కొడున్నానని అంటున్నారని సరిగ్గా నిలబడగలరా? అని రేవంత్ ఎద్దేవా చేశారు.ఫామ్ హౌస్ కే పరిమితమైన ఆయన ప్రజలతో సంబంధాలు కోల్పోయరన్నారు. వెయ్యి రూపాయల నోటుకు గతంలో చాలా వాల్యూ ఉండేదని ఇప్పుడు అ నోటు ఉంటే తీసుకెళ్లి జైల్లో పెడతారని రేవంత్ గుర్తు చేశారు. అసెంబ్లీకి రా! చర్చ పెడదామని రేవంత్ సవాల్ చేశారు. రైతు బంధు కూడా ఇవ్వలేని స్థితికి రాష్ట్రాన్ని తీసుకువచ్చారని ధనిక రాష్ట్రమని అబద్ధాలు చెబుతూ అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చారని మండిపడ్డారు.

**ఫామ్ హౌస్‌లో కాదు.. ప్రజల్లోకిరా!**

అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని సవాల్ చేశారు. పోల్ పెడితే కాంగ్రెస్ కన్నా బీఆర్ఎస్ కే ఎక్కువ ఓట్లు వచ్చాయని సంబర పడుతున్నారని సోషల్ మీడియా లైకులు చూసి సంబర పడుతున్న ఈ పెద్దాయన మానసిక పరిస్థితి చూస్తే జాలేస్తోందన్నారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా చేసినోడు కేంద్ర మంత్రిగా పని చేసినోడు టిక్ టాక్ లో ఎక్కువ లైకులు వచ్చాయని సంబర పడుతున్నారన్నాడు. సల్మాన్ ఖాన్‌కు

మిగతా 2వ పేజీలో...

# వివిధ పార్టీల నాయకుల ముందస్తు అరెస్టులతో పోలీసుల అష్టదిగ్బంధనం

- ఉస్మానియా నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సీఎం
- గోషామహల్ పోలీస్ స్టేడియం ఆవరణలో ఉస్మానియా దవాఖాన
- స్థానిక ప్రజల నిరసనల మధ్య శంకుస్థాపన కొనసాగింపు
- గోషామహల్ పరిరక్షణ సమితిని ఏర్పాటుచేసి వివిధపార్టీల నిరసన.
- శంకుస్థాపనను అడ్డుకునేందుకు నేతలు శతవిధాల ప్రయత్నం
- నిరసనల మధ్య శంకుస్థాపన పూర్తి చేసి వెళ్లిపోయిన సీఎం



**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :** గోషామహల్ అష్ట దిగ్బంధనం మధ్య ఉస్మానియా నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసినసీఎం గోషామహల్ స్థానికప్రజల నిరసనలు వివిధ పార్టీల నాయకుల ముందస్తు అరెస్టులతోపోలీసులఅష్టదిగ్బంధనం మధ్య ఉస్మానియా ఆస్పత్రి నూతన భవనానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన, భూమి పూజ చేశారు. వివిధ పార్టీల నాయకుల ముందస్తు అరెస్టులతో పోలీసులఅష్టదిగ్బంధనం మధ్య ఉస్మానియా ఆస్పత్రి నూతన భవనానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన, భూమి పూజ చేశారు. గోషామహల్ స్థానికప్రజల నిరసనలు వివిధ పార్టీల నాయకుల ముందస్తు అరెస్టులతోపోలీసులఅష్టదిగ్బంధనం మధ్య ఉస్మానియా ఆస్పత్రి నూతన భవనానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన, భూమి పూజ చేశారు. గోషామహల్ పోలీస్ స్టేడియం ఆవరణలో ఉస్మానియా దవాఖాన నూతన భవనాన్ని నిర్మించేందుకు రాష్ట్ర

మిగతా 2వ పేజీలో...

# అరెకపూడి గాంధీ భారీ భూస్కామ్!


- సీలింగ్ భూమిని ఆక్రమణ తతంగం
- ఎమ్మెల్యే కుటుంబం చేతిలో 17 ఎకరాల భూమి
- భూమి కోసమే పార్టీ మార్పు. ఇది చంద్రబాబు శిష్యుల భూదందా!
- రేవంత్ సర్కార్‌లో ఇలాంటి వారికే పదవుల పంపిణీ భాగోతం.
- సిద్ధాంతంతో ఉన్నవారికి రానేరావని బక్క జడ్సన్ సంచలన ఆరోపణలు





**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :** పేదలకు గజం భూమి ఇవ్వడానికి నానా రభసా చేసే ప్రభుత్వం పెద్దలకు మాత్రం ఎకరాల భూమిని ధారాదత్తం చేస్తోందని కాంగ్రెస్ బహిష్కృత నేత బక్క జడ్సన్ ఆరోపించారు. పార్టీ సిద్ధాంతాలను నమ్ముకున్న వారికంటే, స్వలాభం కోసం వచ్చే వారికే నేడు రేవంత్ సర్కార్ పదవులు ఇస్తోందని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పార్టీ ఫిరాయించిన అరెకపూడి గాంధీపై సంచలన ఆరోపణలు చేశారు. భారీ భూకుంభకోణానికి అరెకపూడి గాంధీ పాల్పడ్డారని, ఆ భూముల కోసమే ఆయన పార్టీలో చేరారని ఆరోపించారు. వాస్తవానికి పార్టీ ఫిరాయింపులను రాహుల్ గాంధీ వ్యతిరేకించారని, పార్టీకి రాజీనామా చేస్తేనే తీసుకోవాలని చెప్పారని, కానీ, దానికి వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి ఉన్నారని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధి పేరు చెప్పి, అధికార పార్టీలో చేరుతున్నారని, అసలు సిద్ధాంతం కోసం కాదని అన్నారు. గురువారం ఓ వీడియో విడుదల చేసిన ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. మేడ్చల్ జిల్లా మల్కాజిగిరిలో ఉన్న కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం గ్రామంలో సుమారు 17 ఎకరాల భూమికి అరెకపూడి ఫ్యామిలీ ఎసరుపెట్టిందని ఆరోపించారు. ఖాతా నంబర్ 10402,

మిగతా 2వ పేజీలో...



## ఎమ్మెల్యే ఇంట్లో వెండి వైభోగం!

- సోఫాలు, మంచం సిల్వర్‌మయం
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుద్ వీడియో వైరల్
- వెండితో బెడ్‌రూమ్ ఇంటీరియర్ తయారీ!

2లో

# బిఆర్ఎస్ హయాంలో పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

- ప్రత్యేకంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేశాం
- ఉమ్మడి ఎపిలో పట్టణాల తీరు అధ్వాన్నం
- కాంగ్రెస్ హయాంలో మళ్లీ యధాతథ స్థితి
- తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కెటిఆర్




**హైదరాబాద్- నీలగిరివార్త :** బిఆర్ఎస్ హయాంలో పట్టణాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో కెసిఆర్ ముందుకు సాగారని పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. ఆనాడు ప్రత్యేకంగా నిధులు విడుదల చేశామని అన్నారు. అందుకే ఆర్థిక ఇంజిన్లుగా ఉన్న పట్టణాలను, వాటిని సమగ్రంగా డెవలప్ చేయాలని అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. సమైక్య రాష్ట్రంలో మున్సిపాలిటీలు మురికి కూపాలుగా ఉండేవని.. బల్దియాలు అంటే ఖాయా.. పియా.. చల్దియా.. అనే సామెత ఉండేది కెటి

మిగతా 2వ పేజీలో...

## కేసీఆర్ కొడితే మామూలుగా ఉండదు

**మొదటిపేజీ తరువాయి..**

భూముల ధరలు అమాంతం పడిపోయాయని.. రాష్ట్రంలో ప్రాజెక్టులు అక్కడే ఆగిపోయాయని మండిపడ్డారు. సంగమేశ్వర, బసవేశ్వర, కాళేశ్వరం ప్రాజెక్టులను ఎండబెడుతున్నారంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని మబ్బులు ఇప్పుడే తొలగిపోయి నిజాలు బయటకు వస్తున్నాయన్నారు. మంచేదో చెడు ఏదో ప్రజలకు తెలుస్తుందన్నారు. మాట్లాడితే ఫామ్ హౌస్.. ఫామ్ హౌస్ అని బద్నాం చేస్తున్నారన్న కేసీఆర్.. ఫామ్ హౌస్‌లో పంటలు తప్ప ఏముంటాయని ప్రశ్నించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ ముస్లింలను వాడుకుంటుందన్నారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల టెండర్లు ఎందుకు పిలువలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనపై అంతా అసంతృప్తే ఉందన్నారు. అన్ని వర్గాలను కాంగ్రెస్ ముంచిందన్నారు. పాలనా వైఫల్యాలను నిలదీస్తే కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ప్రాజెక్టులకు సంబంధించి ఎలాంటి పురోగతి లేదని దుయ్యబట్టారు.

'రాష్ట్రాన్ని కైలాసంలో పెద్దపాము మింగినట్లైంది. తెలంగాణకు ఇదో మంచి గుణపాఠం. కొందరు అత్యాశకు పోయి చెప్పుడు మాటలు విని మోసపోయారు. రైతు భరోసా ఇస్తారో.. లేదో. ఇచ్చినా కూడా మోసమే.. ఎన్నికల కోసమే ఇస్తారు. రాష్ట్ర ఆదాయం భారీగా పడిపోయింది. భారాస హయాంలో ఆదాయం ఏటా పెరిగితే ఇప్పుడు పడిపోయింది. రూ.13 వేల కోట్ల ఆదాయం పడిపోయిందని కాగ్ నివేదిక స్పష్టం చేసింది. పరిస్థితులు ఇంకా దారుణంగా తయారవుతాయి. మరో నాలుగు నెలల గడిస్తే జీతాలు ఇవ్వలేని పరిస్థితి వస్తుంది. భూముల ధరలు బాగా పడిపోయాయి, రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతింది. గురుకులాల్లో పురుగుల అన్నం పెడుతున్నారని తల్లిదండ్రులు పిల్లల్ని తీసుకెళ్తున్నారు. మళ్లీ పాత కాంగ్రెస్ మోపైంది. విద్యుత్ కోతలు ఉన్నాయి, తాగునీరు సరిగా రావడం లేదు. సాగునీటి ప్రాజెక్టులను పండపెట్టారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాల కోసం పోరాడదాం. ఇప్పుడే కరెంటు కోతలు ఉంటే.. ఏప్రిల్, మే లో ఎలా ఉంటుందో? రాజ్యం అంటే ఇలానే ఉంటుందా? ఏడాది పూర్తయింది.. ఎండగట్టాలని మన వాళ్లు అంటున్నారు. ఫిబ్రవరి నెలాఖరులో భారీ బహిరంగసభ పెట్టి ప్రభుత్వాన్ని ఎండగడదాం. నేను గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నాను. కొడితే మామూలుగా కాదు.. గట్టిగా కొట్టడం నాకున్న అలవాటు. నేను ఎన్నో ప్రభుత్వాలను చూశాను కానీ, ఇలాంటి ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ఎడాదిలోనే ఇంత వ్యతిరేకత కాంగ్రెస్ ప్రభుత్వంపై వచ్చింది. కాంగ్రెస్ వాళ్లు కనిపిస్తే జనాలు కొట్టేలా ఉన్నారు. ఏ ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ సోషల్ మీడియాలో ఓటింగ్ పెడితే.. భారాస ప్రభుత్వం కావాలని ఓట్లు వేశారు. తెలంగాణ శక్తి ఏమిటో చూపించి కాంగ్రెస్ మెడలు వంచుదాం. ఫాం హౌస్... ఫాం హౌస్ అని అంటారు. ఇక్కడ అల్లం, ఉల్లిపాయ తప్ప ఏమున్నాయి? కాంగ్రెస్ వాళ్లు ఇక్కడకు వస్తే తలో పార ఇచ్చి తవ్వుకోమందాం. కచ్చితంగా రాబోయేది మన ప్రభుత్వమే. అందులో అనుమానం ఏమీ లేదు' అని కేసీఆర్ అన్నారు.

## ప్రపంచంలో మూడో ఆర్థికశక్తిగా భారత్

**మొదటిపేజీ తరువాయి..**

రాష్ట్రపతి తెలిపారు. ఆరంభంలో ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. ఇటీవలే తుదిశ్వాస విడిచిన మాజీప్రధాని మన్మోహన్‌సింగ్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. 'మహా కుంభమేళా జరుగుతున్న సమయంలో పార్లమెంట్ సమావేశాలు ప్రారంభించుకుంటున్నాం. ఇటీవల గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నాం' అని రాష్ట్రపతి హర్షం వ్యక్తంచేశారు. బడ్జెట్‌లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఉంటుందని ఆమె తెలిపారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీయే సర్కారు.. గత ప్రభుత్వాల పాలనతో పోలిస్తే మూడు రెట్లు వేగంతో పనిచేస్తోంది. త్వరలో ప్రపంచంలో మూడో ఆర్థికవ్యవస్థగా భారత్ మారనుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పేదరిక నిర్మూలన కోసం అనేక పథకాలు అమలుచేస్తున్నాం. 25 కోట్ల మందిని దారిద్ర్యం నుంచి బయటకు తీసుకొచ్చాం. అర్హులందరికీ లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలను వేగంగా అమలుచేస్తున్నాం అని అన్నారు. మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం. అదనంగా మూడు కోట్ల కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజనను పొడిగించాం అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద.. 70 ఏళ్లు పైబడిన ఆరు కోట్ల మంది వృద్ధులకు ఆరోగ్య బీమా అందిస్తోంది. అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు ప్రవేశపెడుతున్నాం. విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోంది. యువతకు నూతన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. నూతన విద్యా విధానంతో ఆధునిక విద్యా వ్యవస్థను ఏర్పాటుచేశాం. సంస్కరణలు వేగవంతం చేశాం. ఒకే దేశం-ఒకే ఎన్నిక, వక్ఫ్ సవరణ బిల్లు అమలు దిశగా సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నాం అని అన్నారు. దేశంలో కార్పొరేట్ సంస్థలకు మహిళలు నాయకత్వం వహిస్తున్నారు. ఒలింపిక్ పతకాలు సాధిస్తూ దేశం గర్వించేలా చేస్తున్నారు. వారి సాధికారకతకు కృషి చేస్తున్నాం. మారుమూల ప్రాంతాల్లో డిజిటల్ సేవల కల్పనలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు. భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లతో గొప్ప ముందడుగు వేస్తున్నాం. అని వివరించారు.

## అరెకపూడి గాంధీ భారీ భూస్కామ్!

**మొదటిపేజీ తరువాయి..**

సర్వే నంబర్ 307/%ా%లో అరెకపూడి శ్యామలాదేవి పేరు మీద 2 ఎకరాల భూమి, ఖాతా నెంబర్ 60226లో సర్వే నెంబర్ 307/ఏ/2లో అరెకపూడి నందిత గాంధీకి, అరెకపూడి కోటేశ్వర రావులకు, అలాగే సర్వే నంబర్ 307/ఏ/3లో అరెకపూడి రాజేంద్రప్రసాద్ పేరు మీద 8 గుంటలు, 307/ఏ/4లో అరెకపూడి ప్రణీత్ కుమార్ పేరు మీద 2 ఎకరాలు, 60205 ఖాతా నంబర్‌లో 307/ఏ/5లో అరెకపూడి స్వర్ణ కుమారి పేరు మీద 0.1200 గుంటలు, ఖాతా నెంబర్ 60329లో సర్వే నంబర్ 307/ఏ/7లో గుమ్మడి లక్ష్మీ నారాయణ పేరు మీద ఎకరా భూమి, ఖాతా నెంబర్ 361 లో సర్వే నంబర్ 307/ఈ/ఈ/1 లో శ్రీనివాస్ ఎం పేరు మీద నాలుగు ఎకరాల భూమి ఉంది. ఇవన్నీ కూడా 307 సర్వే నంబర్‌లోనే ఉండటం గమనార్హం. దాదాపు 17 ఎకరాల భూమిని అరెకపూడి కుటుంబానికి కట్టబెట్టడానికి రేవంత్ సర్కార్ చూస్తుందన్నారు. ఇదంతా సీలింగ్ భూమి అని, ఏపీఐసీసీ తీసుకుని మళ్లీ ప్రభుత్వానికి అప్పగించిందని, కానీ, అరెకపూడి గాంధీ ఖాతాలో ఎలా చేరిందన్నది ప్రశ్న అని అన్నారు. దీని కోసమే ఆయన పార్టీలో చేరాడా? అన్నది అసలైన క్వశ్చన్ అన్నారు. ఓ సామాన్య వ్యక్తిగా తాను ఇంతటి కుంభకోణాన్ని బయటపెట్టానని, బీజేపీ నేతలు ఏం చేస్తున్నారని నిలదీశారు. ప్రభుత్వ కుంభకోణాలపై మౌనం ఎందుకన్నారు. పార్టీ ఫిరాయించిన ఆయనకు కేబినెట్ ర్యాంక్ ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. వీళ్లిద్దరికీ టీడీపీలో ఉన్నప్పటి నుంచి స్నేహం ఉందన్నారు. చంద్రబాబు శిష్యులని, పాత టీడీపీ దోస్తులని, టీడీపీ పాత సంబంధాలు ఉన్నవారికే నేడు కాంగ్రెస్ పార్టీలో ఏ అవకాశమైనా దొరకుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీని, సిద్ధాంతం నమ్ముకున్న వారికి ఎలాంటి పదవులు ఉండవన్నారు. కుత్బుల్లాపూర్ ఆయన నియోజకవర్గం కానే కాదని, శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన ఆయనకు ఇక్కడ భూమి ఎలా వచ్చిందని ప్రశ్నించారు. అందుకే వాళ్లు నవీన్ మిట్టల్ లాంటోడిని పెట్టుకున్నారని, ఆయనతోనే ఇవన్నీ సాధ్యం అవుతాయని పెట్టుకున్నారని, ఆయనతోనే ఇవన్నీ సాధ్యం అవుతాయని ఆరోపించారు.

## ఆకాశాన్నంటుతున్న బంగారం ధరలు

**మొదటిపేజీ తరువాయి..**

జనవరి 1న 10 గ్రాముల బంగారం ధర రూ.79,390 ఉండగా.. నెల చివరకు రూ.5,510 మేర పెరగడం గమనార్హం. అటు కిలో వెండి ధర సైతం రూ.95 వేలు దాటింది. గురువారం వెండి కిలో రూ.94,150గా ఉండగా.. ఒక్కరోజులో ఏకంగా రూ.850 పెరిగింది. అంతర్జాతీయంగా ఔన్సు (31.10 గ్రాముల) బంగారం ధర 2800 డాలర్ల మార్కు దాటి ఇంట్రాడేలో 2859 డాలర్లకు ఎగబాకింది. అదే సమయంలో మన రూపాయి బలహీనంగా ఉండడం బంగారం ధర పెరుగుదలకు కారణమని అనలిస్టులు చెబుతున్నారు.

# డేటా సిటీతో దశ తిరగనున్న విశాఖ




ఐటి రంగంలో హైదరాబాద్ తో పోటీ పడేందుకు ఏపిలోని విశాఖపట్నం సిద్ధమౌతున్నది. హైదరాబాద్ కు ఉన్న సౌకర్యాలను కాదని ఐటి పరిశ్రమ ఏపికి తరలివెళ్లే అవకాశం లేదు కానీ, హైదరాబాద్ కు ప్రత్యామ్నాయంగా విశాఖ ఐటి రంగంలో అభివృద్ధి చెందేందుకు అన్ని అవకాశాలు కనిపిస్తున్నాయి. హైదరాబాద్ ఐటీ రంగంలో పురోగతి సాధించడానికి హైటెక్ సిటీ కీ రోల్ ప్లే చేసిన విషయం తెలిసిందే. దీని వెనుక అప్పటి సీఎం చంద్రబాబు కృషి ఎంతగానో ఉంది. ఇప్పుడు ఏపీలోనూ ఇదే తరహా సిటీ నిర్మాణానికి సిద్ధమవుతోంది కూటమి సర్కార్. విశాఖలోని మధురవాడ సమీపంలో 500 ఎకరాల్లో డేటా సిటీని డెవలప్ చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. హౌసింగ్ డేటా సెంటర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్ ఏర్పాటు చేయనుంది. డీప్ టెక్నాలజీ, AI, బిగ్ డేటా రంగాలదే భవిష్యత్తు అని భావిస్తున్న ప్రభుత్వం వాటిని అందిపుచ్చుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే డేటా సిటీపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. ప్రధానంగా ఐటీ రంగాన్ని ప్రాధాన్యంగా ఎంచుకుంది. ఐటీ మంత్రి లోకేశ్ ఆలోచనల మేరకు డేటా సిటీ నిర్మాణం జరగనుంది. విశాఖకు వచ్చే ఐటీ కంపెనీలకు డేటా సిటీని సెంటర్‌గా చేయాలన్నది లోకేష్ ఆలోచనగా తెలుస్తోంది. ఇప్పటికే విశాఖకు వచ్చేందుకు పలు ఐటీ కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయి. TCSతో పాటు ఇన్ఫోసిస్ విశాఖకు రాబోతున్నాయి. TCS కోసం ఇప్పటికే మేధా టవర్స్‌లో ఖాళీ స్థలాన్ని కేటాయించింది సర్కార్. రాబోయే 90 రోజుల్లో TCS కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. ఇక TCS శాశ్వత కార్యాలయం కోసం ప్రభుత్వం ఇప్పటికే 30 ఎకరాలు కేటాయించింది. విప్రోను సైతం తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. త్వరలోనే ఆ సంస్థ కూడా విశాఖకు వచ్చే అవకాశం ఉంది. ఇటీవల దావోస్‌లో పర్యటించిన చంద్రబాబు, లోకేష్ బృందం దిగ్గజ కంపెనీలతో చర్చలు జరిపింది. ఆయా సంస్థల కంపెనీల సీఈవోలతో లోకేష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఏపీలో ఉన్న అవకాశాలపై వారికి వివరించారు. ఏపీకి వచ్చి క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకోవాలని వారికి సూచించారు. కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్‌తోనూ లోకేష్ భేటీ అయ్యారు. ప్రపంచంలోని టాప్ 100 కంపెనీలను ఏపీకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు లోకేష్. ఐటీ రంగం ద్వారా ఏపీలో 5 లక్షల మందికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటు చేసే మొదటి 500 కంపెనీలను ప్రాధాన్యంగా తీసుకుని దేశంలో ఎవరూ ఇవ్వనంత తక్కువ ధరకు భూములిస్తామని ఆఫర్ ఇచ్చారు లోకేష్. రాబోయే రోజుల్లో విశాఖపట్నం కూడా ఐటి హబ్ గా మారే అవకాశాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయని చెప్పవచ్చు.

**- పులిపాక సత్యమూర్తి,**
**సీనియర్ జర్నలిస్ట్.**

# కత్తుల బోనులో మున్సిపాలిటీ..









**బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు..**

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ మున్సిపల్ కమిషనర్ గా తుంగపిండి రాజలింగు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రామగుండం కార్పొరేషన్ నుండి బదిలీ పై వచ్చిన రాజలింగు శుక్రవారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కార్యాలయ సిబ్బంది, పట్టణంలోని కాంగ్రెస్ నాయకులు, భారత్ రాష్ట్ర సమితి నాయకులు, వివిధ రాజకీయ పార్టీలు, కాంట్రాక్టర్లు, పురప్రముఖులు తండోపతండాలుగా శుభాకాంక్షలు తెలియజేశారు. రాజలింగు పట్టణ వాస్తవ్యుడు కావడం ద్విచక్ర వాహనంపై తిరుగుతూ అందరితో స్నేహపూర్వకంగా ఉండటం, సామాజిక సేవా కార్యక్రమాలో ముందుంటు నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తూ మంచి పేరుపొందారు. ఈ సందర్భంగా కమిషనర్ రాజలింగు మాట్లాడుతూ అభివృద్ధి లక్ష్యంగా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్న చెన్నూర్ శాసనసభ్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఆదేశాలతో మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్యం, రోడ్లు, డ్రెన్‌లపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతోందని అన్నారు. మున్సిపాలిటీల్లో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడంలో వార్డులను పరిశీలించేందుకు నేరుగా వెళ్తున్నట్లు తెలిపారు. వ్యాపారులు, ప్రజలు ప్లాస్టిక్ వాడకం సంపూర్ణంగా నిషేధించాలని నిబంధనలు ఉల్లంఘన జరిగితే జరిమానాలు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా లేదా ఫోన్ ద్వారా తెలుపగలరని మున్సిపాలిటీ అభివృద్ధిలో అందరం భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది డి.ఇ సుమతి, ఏ.ఈ సందీప్, పి.కృష్ణ ప్రసాద్, వి.శ్యామ్ సుందర్, ఏ.రాణి, డి.లక్ష్మీ రాజు, బి.శ్రీనివాస్, రాజేందర్, కాంగ్రెస్ నాయకులు ఉపేందర్ గౌడ్, సొత్తుకు సుదర్శన్, నార్లాపూర్ వెంకటేశ్వర్లు, గుడ్ల రమేష్, ముదరపు శేఖర్, పోల్ శ్రీనివాస్, గుడ్ల శ్రీనివాస్, కాంట్రాక్టర్లు కొంగల తిరుపతి రెడ్డి, దుర్గం ప్రభాకర్, మంద తిర్మల్ రెడ్డి, జంగిల్ నివేదిత్ బట్టు రాజ్ కుమార్, తోట సురేందర్, పంతులు సాగర్, అవునూరి పోశం, ఇతర నాయకులు ముల్కల రాజేంద్రప్రసాద్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు..

**అవినీతిలో అగ్రభాగాన పేదరిక నిర్మూలాన సంస్థ..**

నిత్యం అవినీతి ఆరోపణలకు కేంద్ర బిందువుగా నిలుస్తోంది మున్సిపాలిటీ కార్యాలయంలోని మెప్మా పట్టణ పేదరిక నిర్మూలన మెషిన్. గడిచిన నాలుగేళ్లలో మెప్మా ఆధ్వర్యంలో జరిగిన ఆర్థిక లావాదేవీలలో అనేక అక్రమాలు జరిగాయని అర్పి ల ద్వారా తెలుస్తోంది. పొదుపు డబ్బులతో కొనుగోలు చేసిన వస్తువులలో నకిలీ బిల్లులు సృష్టించినట్లు అందుకోసం కొందరు అర్పిలను ముందు వరసలో నిలిపి ఓ విలేకరి చక్రం తిప్పినట్లు సమాచారం. అర్పిల నడుమ వివాదాలు సృష్టించడంతో ఇటీవల కొందరు అర్పిలు ఒకసారిగా ఇన్చార్జి టీఎంసీ తోపాటుగా మరో ఉద్యోగి పై ఘాటుగా స్పందించి నిలదీసిన తీరు సాక్ష్యంగా నిలుస్తుంది. బంగారం కానుకలు ఇచ్చిన అర్పిల ఆధ్వర్యంలో నడిచే మహిళ సంఘాలకు అధికంగా రుణాలు మంజూరు చేయడం అందులో ఇష్టానుసారంగా చేతివాటం ప్రదర్శించడం ఆనవాయితీగా మారింది. మెప్మా లో జరుగుతున్న మోసాల పై కనీస పరివేక్షణ లేకపోవడంతో అక్కడ అవినీతి కుర్చీలకు ఫెవిస్టిక్ అంటించుకొని తిష్ట వేసింది. మండల స్థాయి నుండి జిల్లా స్థాయిలో అధికారుల బదిలీలతో మార్పులు చేర్పులు జరుగుతున్న జిల్లా కలెక్టర్ పరివేక్షణలో ఉండే మెప్మాలో గడిచిన నాలుగేళ్లలో ఎక్కడ బదిలీలు అలాగే ప్రత్యేక పరిశీలన లేకపోవడంతో అది పేరుకే పేదరిక నిర్మూలన అక్కడ అంతా డబ్బో డబ్బు అంటూ పేదలను పీకొని తినే అవినీతి దయ్యాల వేదిక అనే మాటలు బహిరంగంగా వినిపిస్తున్నాయి.

**కత్తుల బోనులో మున్సిపాలిటీ.**

మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల అంశం కార్చిచ్చుల మారింది. ఇటీవల పట్టణ బి.ఆర్.ఎస్ నాయకులు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా వెలసిన ఫ్లెక్సీలను తొలగించాలని వినతిపత్రాన్ని అందజేశారు. రోడ్లపై ఏర్పాటు చేసిన ఫ్లెక్స్ ల వల్ల వాహనదారులకు ఎదుట వచ్చే వాహనాలు కనిపించడం లేదని తద్వారా జరిగే ప్రమాదాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గత వారం మందమర్రి పోలీస్ ఆధ్వర్యంలో జరిగిన రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా పాల్గొన్న ఆటో డ్రైవర్లు, ప్రవేట్ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, పాఠశాల బస్సుల డ్రైవర్లు పాల్గొని ఫ్లెక్సీలను తొలగించాలని బహిరంగంగా పోలీస్ శాఖను కోరారు. కత్తుల బోను లాంటి మున్సిపాలిటీలో కాంగ్రెస్ నాయకుల వత్తిలు ప్రత్యర్థి పార్టీల ఆరోపణలు డిమాండ్ల, నిరసనలు, కార్యాలయంలో అవినీతి అధికారుల ఆత్మహత్య బెదిరింపులతో కత్తుల బోనుల మరీనా మున్సిపాలిటీలో నేడు నూతన కమిషనర్ బాధ్యతలు స్వీకరించారు.

# ఆపరేషన్ విజయవంతమైంది, కానీ రోగి మరణించింది..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం కన్నెపల్లి గ్రామానికి చెందిన రాజేశ్వరిని గుండె సమస్యలతో గురువారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని టచ్ ఆసుపత్రిలో బంధువులు చేర్పించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించిన అనంతరం రాత్రి గుండెకు అంజియోగ్రం చేసి రెండు వాల్స్ కు స్టంట్స్ వేశారు. శుక్రవారం మధ్యాహ్నం రాజేశ్వరి మృతి చెందిన విషయం కుటుంబ సభ్యులకు ఆసుపత్రి సిబ్బంది తెలపడంతో బాధిత కుటుంబం ఆసుపత్రి ఎదుట మృతదేహంతో ఆందోళన చేశారు. బాధితులు మాట్లాడుతూ వైద్యులు ఆలస్యంగా ఆపరేషన్ చేయడంతో రాజేశ్వరి మృతి చెందిందని ఆరోపించారు. రాత్రి ఒంటి గంటకు బాగుందని చెప్పిన వైద్యుల సూచనలతో పాలు, నీరు అందించినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం ఎనిమిది వేల రూపాయల



మందులను కొనుగోలు చేసి ఇచ్చినట్లు పది నిమిషాల వ్యవధిలోనే మృతి చెందిందని తెలిపారని అన్నారు. రాజేశ్వరి శుక్రవారం మృతి చెందలేదని గురువారం రాత్రి మృతి చెందిందని, విషయం చెప్పకుండా వైద్యులు దాచిపెట్టారని అన్నారు. మృతి చెంది ఎక్కువ సమయం కావడంతో మృతదేహం రంగు మారిందని ఆరోపించారు. ఆసుపత్రి వద్దకు చేరుకున్న పోలీసులు విచారణ చేస్తున్నట్లు



తెలిపారు. వైద్యులు మాట్లాడుతూ రాజేశ్వరిని ఆసుపత్రిలో అడ్మిట్ చేయడంలో ఆలస్యం జరిగిందని ముందే మరో ఆసుపత్రిలో వైద్యులు పరీక్షించినట్లు వెల్లడించారు. తీవ్రమైన సమస్యలతో అడ్మిట్ అయినట్లు గ్యారంటీ ఇవ్వలేదని తమ వంతు ప్రయత్నం చేసినట్లు తెలుపుతు మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపణలు అవాస్తవం అని సందేశాన్ని విడుదల చేశారు.

# దేశ జీడీపీ 6.3-6.8శాతంగా ఉండొచ్చని అంచనా

**పార్లమెంటు ముందుకు ఆర్థిక సర్వే**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ..దేశ జీడీపీ 6.3-6.8శాతంగా ఉండొచ్చని, ప్రైవేటు రంగ వినియోగం స్థిరంగా ఉంటుందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. వచ్చే ఏడాది ఆర్థిక పరిస్థితులు మందకొడిగా ఉంటాయని అంచనా వేసింది. ఆర్థిక సర్వే ప్రకారం, 2024-25లో దేశీయ ఆర్థిక వ్యవస్థ మందకొడిగా కొనసాగే అవకాశం ఉంది. తయారీ రంగం బలహీనపడటం, కార్పొరేట్ పెట్టుబడులు తగ్గడం వృద్ధి రేటును ప్రభావితం చేస్తోంది. 2024ఆర్థిక సంవత్సరంలో భారతదేశ జిడిపి 8.2శాతంగా ఉంటే, కొత్త ఆర్థిక సంవత్సరంలో ఇది 6.4శాతం స్థాయికి తగ్గొచ్చని అంచనా వేసింది. రబీ పంట దిగుబడి బాగుంటే.. 2026 తొలి అర్ధభాగంలో ఆహార పదార్థాల ధరలు తగ్గే అవకాశం ఉంటుందని అంటున్నారు. ఖరీఫ్ పంట రావడంతో ఆహార పదార్థాల ధరలు తగ్గాయి. దీంతో 2024-25 నాలుగో త్రైమాసికంలో ఆహార ద్రవ్యోల్బణం తగ్గొచ్చని భావిస్తున్నారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా 2024-25 ఆర్థిక సర్వేను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. పార్లమెంట్ ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగం పూర్తయిన తర్వాత ఆమె ఆర్థిక సర్వేను సభ ముందు ఉంచారు. అనంతరం స్పీకర్ ఓం బిర్లా సభను శనివారానికి వాయిదా వేశారు. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్‌ను నిర్మలమ్మ సభకు సమర్పించనున్నారు. కేంద్ర బడ్జెట్ సమర్పణకు ముందు ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. గత సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరును.. రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి చెప్పేదే ఈ ఎకనామిక్ సర్వే. ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన ఎకనామిక్ అఫైర్స్ డిపార్ట్‌మెంట్‌లోని ఎకనామిక్ డివిజన్ ఈ సర్వేను రూపొందిస్తుంది. తొలుత 1950-51 సంవత్సరం నుంచి ఆర్థిక సర్వేను బడ్జెట్‌తో పాటే ప్రవేశపెట్టేవారు. 1960 తర్వాత బడ్జెట్‌కు ఒకరోజు ముందు ప్రవేశపెట్టే సంప్రదాయం మొదలైంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణ భయాలు కాస్త తగ్గుముఖం పట్టొచ్చు. అయితే, భౌగోళిక రాజకీయ అనిశ్చితుల రూపంలో ఇంకా ముప్పు పొంచే ఉంది. ప్రభుత్వ మూలధనం పెరగడం, వ్యాపార అంచనాలు మెరుగుపడటంతో పెట్టుబడులు పుంజుకుంటాయని అంచనా వేస్తున్నారు. దేశీయంగా నెలకొన్న వాతావరణ పరిస్థితులు, అంతర్జాతీయంగా బలహీన డిమాండ్ నేపథ్యంలో గతేడాది తయారీ రంగం ఒత్తిడికి గురైంది. తయారీ రంగం నెమ్మదించడం, కార్పొరేట్ పెట్టుబడులు తగ్గడంతో 2024-25లో భారత వృద్ధి రేటు 6.4శాతానికి పరిమితం కావొచ్చు. గత నాలుగేళ్లలో ఇదే అత్యల్పం. 2023-24లో వృద్ధి రేటు 8.2శాతంగా ఉండగా.. 2022-23లో 7.2శాతం, 2021-22లో 8.7శాతంగా ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో దేశంలో ఐపీఓ లిస్టింగ్‌లు గణనీయంగా నమోదయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా ఐపీఓ లిస్టింగ్‌ల్లో మన వాటా 30శాతంగా ఉంది. 2023తో పోలిస్తే ఇది 17శాతం ఎక్కువ. గత ఐదేళ్లలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. దీని వల్ల భారీ మౌలికవసతుల రంగాల్లో కేంద్ర మూలధన వ్యయం 2020 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 38.8శాతం పెరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 5853 కిలోమీటర్ల జాతీయ రహదారులను నిర్మాణం పూర్తి చేశారు. జల్ జీవన్ మిషన్ కింద ఇప్పటివరకు 12 కోట్లకు పైగా కుటుంబాలకు కొళాయిల ద్వారా తాగు నీరు సదుపాయం లభించింది. 2023-24లో నమోదైన 8.2శాతం వృద్ధి రేటితో పోలిస్తే గణనీయంగా తక్కువని చెప్పొచ్చు. ఆర్థిక సర్వే ప్రకారం, దేశీయ ఆర్థిక వ్యవస్థకు కొన్ని బలమైన అంశాలు కూడా ఉన్నాయి. బలమైన బాహ్య ఖాతాలు, సమతుల్య ఆర్థిక ఏకీకరణ, స్థిరమైన ప్రైవేట్ వినియోగం భారత ఆర్థిక వ్యవస్థను నిలబెడతాయని పేర్కొంది. ఆర్థిక సర్వేలో కీలక అంశాలు గమనిస్తే.. తయారీ రంగం బలహీనత, పెట్టుబడుల తగ్గుదల ప్రధాన ప్రతికూలతలుగా మారనున్నాయి. బలమైన బాహ్య ఖాతాలు, స్థిరమైన ప్రైవేట్ వినియోగం వృద్ధికి సహాయపడతాయి. ఇది ప్రస్తుతం దేశ ఆర్థిక పరిస్థితిని, ఎదురవుతున్న సవాళ్లను విశ్లేషిస్తుంది. అలాగే, సంస్కరణలు, అభివృద్ధికి సంబంధించిన మార్గదర్శకాలను అందిస్తుంది. కేంద్ర బ్జడెట్‌ను శనివారం ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టనున్నారు. పెట్టుబడి దారులు, వ్యాపార వర్గాలు, ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి!



## ఎమ్మెల్యే ఇంట్లో వెండి వైభోగం!

- సోఫాలు, మంచం సిల్వర్‌మయం
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుద్ వీడియో వైరల్
- వెండితో బెడ్‌రూమ్ ఇంటీరియర్ తయారీ!
- తాజాగా ఎమ్మెల్యే ఓ యూట్యూబ్ ఛానల్ ఇంటర్వ్యూలో వెల్లడి

**బ్యూరో ఛీఫ్ నీలగిరివార్త :** అంతా వెండి మయం ఇంత రాజవైభోగాలా? అన్నట్టుగా ఉంది. రూమ్ లో ఎటు చూసినా వెండితో చేసిన వస్తువులే కనిపిస్తున్నాయి. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి బెడ్ రూం వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆయన బెడ్రూమ్ ను స్పెషల్ గా డిజైన్ చేసుకున్నారు. వెండితో సోఫాసెట్లు, కుర్చీలు, బెడ్, డ్రసింగ్ టేబుల్ తయారు చేయించుకున్నారు. తాజాగా ఓ యూట్యూబ్ ఛానల్ కు ఇస్తున్న ఇంటర్వ్యూలో ఆయన గది ప్రత్యేకత గురించి వివరించారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఆ వీడియో వైరల్ గా మారింది. 2024 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో జనంపల్లి అనిరుద్ రెడ్డి మొదటిసారి గా ఎమ్మెల్యేగా ఎన్నికైయ్యారు. అంతకు ముందు ఆయనకు అనేక వ్యాపారాలు ఉన్నాయి. పెద్ద పారిశ్రామిక వేత్తగా అనేక మ్యానిఫాక్చరింగ్ యూనిట్లు నెలకొల్పారు. ఇంజనీరింగ్ చేసి సాఫ్ట్వేర్ ఉద్యోగం కూడా చేశారు. తర్వాత రాజకీయాల్లోకి దిగారు. వెండిలో ఆయన బెడ్ రూమ్ ను ఇంటీరియర్ చేయించుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

## గట్టిగా కొడతవా! సరిగ్గా నిలబడు చూద్దాం!

**మొదటిపేజీ తరువాయి..**

రాఖీసావంత్ పోల్ పెడితే రాఖీసావంత్ కే ఎక్కువ ఓట్లు వచ్చాయని రేవంత్ సెటైర్ వేశారు. అన్ని పథకాలు అమలు చేస్తున్నామని నీ నాయకత్వం మీద నమ్మకం ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని సవాల్ చేశారు. కాంగ్రెస్ శ్రేణులు గాలి ఊదితే కేసీఆర్ కొట్టుకుపోతారన్నాని తెలంగాణ ప్రజలను అవమానించేలా తులం బంగారానికి ప్రజలు అమ్ముడుపోయారని అన్నందుకు ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలన్నారు. కేసీఆర్ హయాంలోనే రియల్ ఎస్టేట్ కుప్పకూలిందన్నారు. గద్దర్ కార్యక్రమంలో కేసీఆర్ గురించి మరింత మాట్లాడతానని చెప్పి వెళ్లారు.

## ముందస్తు అరెస్టులతో పోలీసుల అష్టదిగ్బంధనం

**మొదటిపేజీ తరువాయి..**

ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే! ఈ నిర్ణయాన్ని స్థానిక ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. గోషామహల్ పరిరక్షణ సమితిని ఏర్పాటు చేసి వివిధ పార్టీల నాయకులు ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించడంతో పాటు ప్రతి నిత్యం నిరసన కార్యక్రమాలను చేపట్టారు. కానీ ప్రభుత్వం మాత్రం ఉస్మానియా దవాఖానాను ఇక్కడే నిర్మిస్తామని ప్రకటించి శంకుస్థాపన చేసింది. ఈ శంకుస్థాపనను అడ్డుకునేందుకు గోషామహల్ పరిరక్షణ సమితితో పాటు వివిధ పార్టీల నాయకులు శతవిధాల ప్రయత్నం చేసినా పోలీసులు మాత్రం ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేసి శంకుస్థాపన కార్యక్రమాన్ని పూర్తి చేసి వెళ్లిపోయారు.

## తగిన సమయం అంటే ఎంత?

**మొదటిపేజీ తరువాయి..**

నిర్ణయం చెపుతామన్న సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ వేసిన పిటిషన్ పై విచారణ వచ్చే వారానికి వాయిదా వేసింది సుప్రీంకోర్టు. పార్టీ ఫిరాయింపులు జరిగి పది నెలలు అవుతున్న స్పీకర్ ఎటువంటి నిర్ణయం తీసుకోవడం లేదని అటు బీఆర్ఎస్ తరపున వాదనలు వినిపించారు లాయర్. కనీసం నోటీసులు కూడా ఇవ్వలేదని హైకోర్టు రీజనబుల్ టైంలో నిర్ణయం తీసుకోవాలని ఆదేశించిందని తెలిపారు బీఆర్ఎస్ తరఫు లాయర్. రీజనబుల్ టైం అంటే ఎంత సమయం కచ్చితంగా టైం ఫ్రేమ్ ఉండాలని కోరారు బీఆర్ఎస్ తరపు లాయర్. అటు సుప్రీం కోర్టులో పార్టీ ఫిరాయింపుల పై విచారణ జరిగింది. బీఆర్ఎస్ పిటిషన్ పై జస్టిస్ బి ఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ జార్జ్ విచారణ జరిపింది.

## బిఆర్ఎస్ హయాంలో పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

**మొదటిపేజీ తరువాయి..**

రామారావు అన్నారు. తెలంగాణ భవన్‌లో జరిగిన మున్సిపల్ చైర్‌పర్సన్ సన్మాన కార్యక్రమంలో కేటీఆర్, పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కేసీఆర్ పట్టణాల అభివృద్ధి కోసం ప్రత్యేక విజన్‌తో పని చేయాలని దిశా నిర్దేశం చేశారన్నారు. పట్టణీకరణ ఆపాలని కొన్ని దేశాలు చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయన్నారు. పట్టణాల విస్తరణ ఆపడం వీలు కాదు.. కానీ ప్రభుత్వాలకు వాటిని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి మాత్రం అవకాశం ఉంటుందన్నారు. అందుకే ఆ దిశగా పదేళ్లు పనిచేశామన్నారు. చేసిన పనిని అభివృద్ధి నివేదికల రూపంలో ప్రజల ముందుంచామన్నారు. దేళ్ల పాటు జరిగిన పట్టణాలు అభివృద్ధి కేవలం డైలాగులు కొడితే కాలేదన్నారు. పక్కా ప్రణాళికతో పాటు అవసరమైన సంస్కరణలు, నిరంతర పర్యవేక్షణ అవసరమైన నిధులు అందించడం తదితర నిరంతర ఫోకస్‌తోనే తెలంగాణలోని పట్టణాలు ఈ రోజు మోడల్ పట్టణాలుగా తయారయ్యాయన్నారు. తెలంగాణ పట్టణాలకు పదేళ్లలో అనేక జాతీయ అవార్డులు దక్కాయన్నారు. గత పది సంవత్సరాలుగా మున్సిపల్ చైర్‌పర్సన్లు కౌన్సిలర్లుగా పట్టణాల అభివృద్ధి కోసం పని చేశారన్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి పూర్తి చేశారని చెప్పారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త



తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శనివారం 1-2-2025



## విద్యా వ్యవస్థను గాలికి వదిలేసిన నందవరం ఎంఈఓని సస్పెండ్ చేయాలి

### విద్యార్థుల పాలిట శాపంగా మారిన రైన్బో పాఠశాల





**నందవరం నీలగిరి వార్త (31 జనవరి)**

నందవరం మండలంలో ఉన్నారు రెయిన్బో పాఠశాలకు వత్తాసు పలుకుతున్న ఎంఈఓ సుదర్శన్ రెడ్డి సస్పెండ్ చేయాలని ఆర్ యు ఎస్ ఎఫ్,ఆర్ పి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల నందవరం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది ఆర్ యు ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్ మాట్లాడుతూ నందవరంలో ఉన్నటువంటి రెయిన్బో పాఠశాల ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించడం జరుగుతుంది విద్యార్థుల జీవితాల పట్ల ఎలాంటి శ్రద్ధ చూపకుండా విద్యార్థులను ఒక బస్తా బ్యాగు లాగా వాహనాలలో కుక్కి విద్యార్థుల ప్రాణాలు పోయినా పర్వాలేదు మాకు మాత్రం కాసులు వస్తే చాలు అని ధీమా వ్యక్తం చేస్తున్న యాజమాన్యం అన్ని గత కొన్ని రోజులుగా విద్యార్థి సంఘాలైన మేము వివిధ రూపాల్లో సబ్ కలెక్టర్ డిప్యూటీ డిఇఓ కూడా కొన్ని రోజుల క్రితం ఫిర్యాదు చేయగా డిప్యూటీ డీఈఓ విచారణ జరపండి అని నందవరం ఎంఈఓ కి పంపించడం జరిగింది కానీ ఆయన నామ మాత్రపు విచారణలు జరిపి రెయిన్బో పాఠశాలకు వత్తాసు పలకడం జరిగింది మేము ఫిర్యాదు చేసి 5రోజులు గడుస్తున్న కూడా ఇప్పటికీ ఆ వాహనాలలో విద్యార్థులను తిప్పుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికి అయినా జిల్లా విద్యాధికారులు స్పందించి ఏం ఈ ఓ పై విచారణ జరిపి విధులు నుంచి తొలగించలిని, రెయిన్బో పాఠశాల పై చర్యలు తీసుకోవాలి అన్ని వారు డిమాండ్ చేసారు.

## రథ సప్తమి వేడుకలను విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే కందుల



**మార్కాపురం జనవరి 31 నీలగిరి వార్త**

మార్కాపురంలో ఫిబ్రవరి 4న జరిగే రథ సప్తమి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి తెలియజేశారు. సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ అధ్యక్షతన ఆయన కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. మాడ వీధుల్లో స్వామి వాహనాలతో పాటు సాయంత్రం రథం తిరిగే సమయంలో పోలీస్, మున్సిపల్ మరియు విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వీరితో పాటు మిగిలిన శాఖలు కూడా సమన్వయం చేసుకోవాలన్నారు. ఆ రోజున ట్రాఫిక్ ఆంక్షలు తెలిపారు.

## ముత్యంపేట ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ కూల్చివేతకి కారకులపై చర్యలు తీసుకోండి

### కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**

కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని దోమకొండ మండలం ముత్యంపేట గ్రామంలోని చెందిన ప్రాథమిక పాఠశాల ప్రహరి గోడను ఈ నెల 29 వ తేది రాత్రి మూత్యంపేట మాజీ ఉపసర్పంచ్ శిరీష్ గౌడ్ మరియు అతని అనుచరులు డీసీఎం తో ఉద్దేశ పూర్వకంగా గుద్దడం వల్ల ప్రహరి గోడ కూలిపోయిదని , వారిపై చర్యలు తీసుకోవాలని మత్యంపేట గ్రామ ప్రజలు కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కి కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.గ్రామస్తుల పిర్యాదు మేరకు కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి జిల్లా ఎస్పీ కి ఫోన్ చేసి ముత్యంపేట్ ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ కూల్చివేతకు కారకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్పీ కి సూచించడం జరిగింది. నియోజకవర్గంలో ఎక్కడైనా, ఎవరైన ప్రభుత్వ ప్రభుత్వ ఆస్తుల విషయంలో కానీ, కానీ చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే ఊరుకునేది లేదని అన్నారు.

## వచ్చే బడ్జెట్లో వెలిగొండ ప్రాజెక్టు కోసం రూ. 2000 కోట్లు కేటాయించాలి

### నిర్వాసితులను ఆదుకోవాలి.

### అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్.

**మార్కాపురం,జనవరి 31,నీలగిరి వార్త :**





శుక్రవారం మార్కాపురం పట్టణం లోని స్థానిక పూలసుబ్బయ్య పూల సుబ్బయ్య శాంతి భవన్ లో వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనుల కోసం వచ్చే శాసనసభ బడ్జెట్లో రూ 2,000 కోట్లు కేటాయించాలని కోరుతూ సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, ఎంపీజే , ఏఐటీయూసీ, సీఐటీయూ, తదితర పార్టీలు,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కమిటీ కో ఆర్డినేటర్ డి కే ఎం రఫీ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. నిరంతరం కరువు కాటకాలతో సతమతమవుతున్న పశ్చిమ ప్రకాశానికి జీవనాధారమైన వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి వచ్చే బడ్జెట్లో రూ 2,000 కోట్ల లను కేటాయించాలని, అలాగే ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ముంపు గ్రామాల బాధితులకు ఆర్ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని అఖిల పక్ష కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి అందే నాసరయ్య మాట్లాడుతూ ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అన్ని రంగాలలో పూర్తిగా వెనుకబడిన పశ్చిమ ప్రకాశం గత ఏడు దశాబ్దాలుగా పాలకుల నిర్లక్ష్యానికి నిరాధరణకు గురవుతూనే ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాధారం తప్ప మరో నీటి ప్రత్యామ్యం లేని పశ్చిమ ప్రకాశానికి కృష్ణా జలాలే శరణ్యమని సిపిఐ పెద్ద ఎత్తున పోరాటాలు చేసిన ఫలితంగానే నాడు పాలకవర్గం వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం శంకుస్థాపన జరిగి 28 సంవత్సరాలు దాటినప్పటికీ నేటికీ పూర్తి కాకపోవడం దారుణమని ఆయన అన్నారు.ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు మాత్రమే వెలిగొండ ప్రాజెక్టును ఉపయోగించుకోవడం మినహా చిత్తశుద్ధి లేదని ఆయన టిడిపి,వైసిపి పార్టీల వైఖరిని తీవ్రంగా మర్శించారు. ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేయాలనే చిత్తశుద్ధి ఆయా పార్టీలకు ఏమాత్రం లేదని, ఉంటే ఈపాటికి ఆయా ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఎప్పుడో పూర్తి అయిపోయి ఉండేదని అన్నారు. పశ్చిమ ప్రకాశంలో వర్ష పరిస్థితుల కారణంగా వేసిన పంటలు పండక, పంట కోసం తెచ్చిన అప్పులు తీర్చలేక రైతులు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే 4 లక్షల 32 వేల ఎకరాలకు సాగునీరు, 16 లక్షల మంది ప్రజలకు డ్రింకింగ్ వాటర్ అందుబాటులోకి వస్తుందని నియోజక వర్గ సిపిఐ కార్యదర్శి అన్నారు.సిపిఎం కార్యదర్శి డి. సోమయ్య మాట్లాడుతూ నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ముంపు గ్రామాల బాధితులకు నేటికీ ఆర్ ఆర్ ప్యాకేజీ ఇవ్వకపోవడం దుర్మార్గమైన చర్యని అన్నారు.సొరంగ మార్గం వున్న కొత్తురు గ్రామం నుండి కలనూతల గ్రామం వరకు వున్న ఫిడర్ కెనాల్ లో పిచ్చి చెట్లు పెరిగాయని, కావున వీటినే వెంటనే తొలగించడంతో పాటు కెనాల్ మరమ్మత్తులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.మొదటి సొరంగం నిర్మాణ పనులు పూర్తయ్యాయని దీంతో పాటుగా రెండో సొరంగం నిర్మాణంలో వేసిన ఐదు రంధ్రాలను పూడ్చివేసి మొదటి సొరంగం ద్వారా నీరు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ముంపు గ్రామాలలో 2019 అక్టోబర్ కు 18 సంవత్సరాలు నిండిన వారిని మాత్రమే అర్ అర్ ప్యాకేజీకి అర్హులుగా ప్రభుత్వం నిర్ణయించిందని, అయితే నేటికీ ప్యాకేజీ అందలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కావున

అర్హుల జాబితా 2019 అక్టోబర్ కు కాకుండా 2025 జనవరి నాటికి 18 సంవత్సరాలు వయసు దాటిన వారిని గుర్తించి వారందరికీ ఆర్ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని సిపిఎం కార్యదర్శి డి. సోమయ్య డిమాండ్ చేశారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సయ్యద్ జావిద్ అన్వర్ మాట్లాడుతూ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం వామపక్ష పార్టీలు చేపట్టే ఆందోళన కార్యక్రమాలకు తమ పార్టీ సంపూర్ణ మద్దతును అందజేయడమే కాకుండా, ఉద్యమాలలో పాల్గొంటామని ఆయన అన్నారు. ఎంపీజే రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణం కోసం పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు కొనసాగించాలని ఆయన అన్నారు. పాలకుల చిత్తశుద్ధి లోపం వల్లనే వెలిగొండ ప్రాజెక్టు మూడు దశాబ్దాలుగా నిర్మాణంలో నలిగిపోతూనే ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి ఎస్కె కాసిం, సిపిఐ కార్యదర్శి చిత్తారీ పెద్దన్న,ఏపి రైతు సంఘం నాయకులు కొండయ్య, కోటేశ్వర రావు, కాశయ్య, సిపిఎం నాయకుడు.తిరుపతి రెడ్డి, జి.రాజశేఖర్ రెడ్డి,నాగరాజు,నన్నేసా తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కడుంది మానవత్వం ఎక్కడుంది సమానత్వం అంతా బూటకం...

### మృతదేహంతో 8 రోజులుగా ఇంట్లో గడిపిన ఇద్దరు కూతుర్లు

**కూకట్ పల్లి జనవరి 31 నీలగిరి వార్త**



హైదరాబాదులోని వారాసిగూడలో దారుణం చోటు చేసుకుంది.గుండెపోటుతో లలిత అనే మహిళ మృతి చెందింది. దహన సంస్కారాలకు డబ్బులు లేవంటూ 8 రోజుల తర్వాత ఎమ్మెల్యే దగ్గరికి వెళ్లిన కూతుర్లు మానవత్వం లేని ఆ ఎమ్మెల్యే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించడంతో ఆ కూతుర్లు దిక్కుతోచలేని స్థితిలో ఆలోచనలో పడ్డారు. ఎం ఎల్ ఎ చెప్పిన సూచనతో పోలీసులకు సమాచారం ఇచ్చిన ఇద్దరు కూతుర్లు. స్వాతంత్రం వచ్చి ఇన్నేళ్లు అయినా ప్రజల పేదరికం పోలేదు. కనీసం దహన సంస్కారాలకు డబ్బులు లేని స్థితిలో కొంతమంది ప్రజలు వున్నారు. ఇన్నేళ్ల లో ప్రజలు అభివృద్ధి చెందలేదు కాని ఒకప్పుడు కూటికి, లేని రాజకీయ నాయకులు మాత్రం ఆర్థికంగా విపరీతంగా అభివృద్ధి చెందారు. దీనిని బట్టి ఓటు కోసం వచ్చే ఎటువంటి దురదృష్టమైన రాజకీయ నాయకుడు గెలిచిన తర్వాత ప్రజలను కుసంస్కారంతో హీనంగా చూస్తూ చనిపోయిన లలిత మృతదేహానికి సహాయం చేయవలసింది పోయి పోలీసులను ఆశ్రయించాలని లలిత కూతుర్లకు సూచించడం పట్ల మానవీయ సమాజం తలదించుకోవాల్సిన పరిస్థితి ఆసన్నమైందని చెప్పుకోవచ్చు. ఇప్పటికైనా యావత్ దేశ ప్రజలు ఇటువంటి విషయాల పట్ల స్పందించి మూరు□లైన రాజకీయ మానవత్వం లేని నాయకుల పట్ల కఠినమైన నిర్ణయాలు తీసుకొని రాజ్యాంగం ప్రకారం నడుచుకుని సరియైన నాయకుడిని ఎన్నుకోవాల్సిన సమయం ఆసన్నమైనదని తెలుసుకోవాలి.

## మీ ఓటు ప్రస్తుత రాజకీయాలు మార్చే ఆయుధం కావాలి

### డా. ప్రసన్న హరికృష్ణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**



ప్రస్తుత అవినీతి రాజకీయాలను మార్చే అయుధం కావాలని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ ప్రసన్న హరికృష్ణ అన్నారు. శుక్రవారం ఆయన నిజామాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యాటించి పట్టభద్రులు, ఉద్యోగులు, యువతతో ఆయన సమావేశం అయ్యారు. ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల ఓటు ప్రస్తుత అవినీతి కూపంగా మారిన రాజకీయాలలో మార్పునకు ఆయుధమై తెలంగాణ సమాజాన్ని తట్టిలేపాలన్నారు. బాసర, నిర్మల్, బైంసా, ముథోల్‌లోని వివిధ విద్యాసంస్థల్లో జరిగిన సమావేశాల్లో పాల్గొని ప్రస్తుత రాజకీయాలు భ్రష్టుపట్టిపోయాయని ఆయన ఆందోళన వ్యక్తం చేసారు. శాసన మండలి పట్టభద్రుల ఎమ్మెల్సీ పదవి మేధావులచేత, విద్యావేత్తల చేత ప్రతిభింబించే వేదికగా ఉండాలని కాని రాజకీయ నిరుద్యోగులకు పునరావాస కేంద్రంగా ఎట్టిపరిస్థితుల్లో ఉందోద్దు అనే బృహత్తర లక్ష్యంలో భాగంగా తన 19 సంవత్సరాల ఉద్యోగ జీవితాన్ని తృణప్రాయంగా వదులుకుని మీ ముందుకు రావడం జరిగిందని ఆయన పెర్కొన్నారు. పట్టభద్రుల తరుపున వారు ఎదుర్కోంటున్న సమస్యల గురించి ప్రశ్నించే గొంతుక అవుతానని ఈ సందర్భంగా పట్టభద్రులకు మాటిచారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన పట్టభద్రుల సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరిగిపోతున్న ప్రభుత్వాలు వారికి ఉపాధి కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నయన్నారు. సుదీర్ఘ పోరాటం చేసి జాబ్ క్యాలెండర్ తీసుకువచ్చినప్పటికి ప్రభుత్వం దాన్ని అమలు చేయడం లేదన్నారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీ ఎన్నికల తరువాత అట్టక్కేక్కించి పబ్బం గడుపుకుంటున్న తీరును ఆయన ఎండగట్టారు. ఉద్యోగాల కల్పన, భర్తీ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తు నిరుద్యోగులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. రాష్ట్రంలో అన్ని వనరులున్నప్పటికి నైపుణ్యతతో కూడిన విద్యను అందించడంలో ప్రభుత్వం మీనామేషాలు లెక్కించడం శోచనీయమన్నారు. పట్టభద్రుల స్థానాల నుండి ఇప్పటి వరకు ఎంతో మంది హామీలు ఇచ్చి ఎన్నికైనప్పటికి తరువాత వారి గురించి పట్టించుకున్న పాపన పోలేదన్నారు. విద్యావ్యవస్థను వ్యాపారంగా చేసుకుని విద్యారంగాన్ని భ్రష్టుపట్టించిన వారు ఇప్పుడు నీతి సూత్రాలు వల్లించడం సిగ్గుచేటాన్నారు. పట్టభద్రులు వాస్తవాలు గమనించి సరైన వారికే అవకాశం ఇవ్వాలన్నారు. విద్యావేత్తగా, అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విద్యరంగా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న విషయాన్ని గుర్తించి ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని, ప్రశ్నించే గొంతుకకు అవకాశం ఇవ్వాలని ఆయన అభ్యర్థించారు. ఈ సమావేశంలో వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు, పట్టభద్రులు పాల్గొన్నారు.

## శ్రీ గణేష్ ఏజెన్సీ పై ఫిర్యాదుతో ఆసుపత్రి సూపరిండెంట్‌కి వినతి పత్రం

### కామారెడ్డి జిల్లా ఎఐటియుసి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**





ఏఐటీయూసీ అనుబంధ సంఘం. మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్. ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ రామ్మోహన్ కి శ్రీ గణేష్ ఏజెన్సీ వారి నుండి నాలుగు నుండి ఐదు నెలల వేతనాలు ఇవ్వాలని వినతిపత్రం ఇచ్చిన కామారెడ్డి జిల్లా ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు పి.బాలరాజ్, మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎల్. దశరథ్ వారు మాట్లాడుతూ గత నాలుగైదు నెలలుగా శ్రీ గణేష్ ఏజెన్సీ వారు ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్ వారి వేతనాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అదేవిధంగా కిరాయి ఇల్లు ఉన్నటువంటి కార్మికులు చెల్లించలేక పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేక నిత్యవసర సరుకులు లేక ఇల్లు గడవలేని పరిస్థితి ఉన్నదని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఆసుపత్రి కార్మికులకు వేతనాలు ఇవ్వాలని అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు ఇవ్వాలని అదేవిధంగా పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాన్ని పకడ్బందీ అమలు చేయాలని అదేవిధంగా బకాయి ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని వారు ఎల్లారెడ్డి డివిజన్ ఆసుపత్రి అధికారి డాక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

# ఏకగ్రీవంగా టి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడి ఎన్నిక

**తెలంగాణ మాదిగ రాజకీయ పోరాట సమితి మండల అధ్యక్షులుగా బొంకూరి క్రాంతి మాదిగ**



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన బొంకూరి క్రాంతి మాదిగను హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సమ్మయ్య మాదిగ ఆధ్వర్యంలో జాతి ప్రయోజనాల కొరకు మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియమిస్తూ నియామక పత్రం జారీ చేసినారు ఈ సందర్భంగా బొంకూరి క్రాంతికుమార్ మాదిగ మాట్లాడుతు నాపై నమ్మకంతో కీలకమైన మండల బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎస్సి ఏబిసిడి వర్గీకరణ సాధన కొరకు అంతిమ లక్ష్యం కొరకు ముందుకు సాగుతానని అని తెలిపారు ముఖ్య అతిథిగా వచ్చిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేరిపోతుల విల్సన్ మాదిగ మాట్లాడుతూ దేశ ఉన్నతమైన న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా ఎస్సి వర్గీకరణను తెలంగాణ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మైనార్టీ విభాగ నాయకులు రాజసాహెబ్ జిల్లా నాయకులు ఎడ్ల ఉపేందర్ మాదిగ చిలుముల వినోద్ మైస శ్రీకాంత్ అలగొండ బాలు మైసా ప్రశాంత్ చిలుముల ప్రమోద్ చిలుముల నరేష్ బొంకురి శ్రీనివాస్ బొంకూరి ప్రభాకర్ చిలుముల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పరస్పరంగా మనోభావాలను గౌరవించుకోవాలి

**అగ్రహారంలో జరిగిన ఘటన దురదృష్టకరం**

**ముస్లిం పట్టణ కమిటీ అధ్యక్షులు అక్రమ్ పాషా**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ప్రజాస్వామ్య దేశంలో బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం విలువలను కాపాడుతూ పరస్పరంగా మనోభావాలను గౌరవించుకుంటూ సమాజాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ముస్లిం పట్టణ కమిటీ అధ్యక్షులు అక్రమ్ పాషా అన్నారు వేములవాడ పట్టణంలోని మహమ్మదీయ మసీదులో శుక్రవారం పట్టణ కమిటీ ముఖ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల అగ్రహారం ఆలయ%శీ% వద్ద జరిగిన ఘటన దుర దృష్టకరమనీ అట్టి ఘటనను పట్టణ ముస్లిం కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. మందిరం, మసీదు, చర్చి లాంటి ప్రార్థన మందిరాలను గౌరవిస్తూ వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉందన్నారు. కుల మతాలకతీతంగా సోదర భావంతో దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు సమావేశంలో ప్రధాన కార్యదర్శి షాహిద్ పాషా కోశాధికారి ముషాహిద్ పాషా మాజీ అధ్యక్షులు అంజద్ పాషా మహమ్మద్ బషీర్ అబ్దుల్ రహ్మాన్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ నిధి ఋణాలు పారదర్శకంగా పాస్ మిషన్స్ ద్వారా తిరిగి వసూళ్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

స్త్రీ నిధి ఋణాలు పారదర్శకంగా పాస్ మిషన్స్ ద్వారా తిరిగి వసూళ్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పాస్ మిషన్స్ లను స్లం ( ఏరియా లెవెల్ ఫెడరేషన్) సమైఖ్య ప్రతినిధులకు కలెక్టర్ అం దజేశారు. రాష్ట్రం లోని మొదటి సారిగా స్లం సమైఖ్య ప్రతినిధులకు అందజేయడం జరుగుచున్నదని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్త్రీ నిధికి సంబంధించిన ఋణాలు సులభంగా, పారదర్శకంగా, బ్యాంకులకు వెళ్ళనవసరం లేకుండా పాస్ యంత్రాల ద్వారా చెల్లించవచ్చుని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పాస్ మేషిన్స్ ద్వారా ఋణాలు వంద శాతం సకా లంలో చెల్లించాలని సమైఖ్య ప్రతినీధులకు సూ చించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా పథక సంచాలకులు శ్రీధర్ రెడ్డి, స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ కిరణ్ కుమార్, సమైఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాబుని చాకచక్యంగా తల్లిదండ్రులకు చేర్చిన ఎల్లారెడ్డి పోలీసులు

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో తప్పిపోయిన మూడు సంవత్సరాల బాబును గుర్తించిన ఎల్లారెడ్డి పోలీసులు .వెంటనే చాకచక్యంగా తల్లిదండ్రుల వద్దకు చేర్చడం జరిగింది. బాబు ఎర్రమనుకొచ్చా ప్రాంతానికి చెందిన వాడుగా పోలీసులు నిర్ధారించడం జరిగింది. తక్షణమే స్పందించడంపై ఎల్లారెడ్డి పట్టణ వాసులు హర్షం వ్యక్తం చేశారు.



# దళిత సంఘాలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గద్దర్ 77వ జయంతోత్సవం

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి



గద్దర్ చిత్రపటానికి పూలమాలలు పుష్పములతో స్వీట్లు పండ్లు పంపిణీతో గద్దర్ జయంతోత్సవం ఘనంగా జరిగింది బహుజన మహానుయుల జయంతి వర్ధంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ మాజీ సర్పంచ్ నార్లగిరి శ్రీనివాస్ దళిత శక్తి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొంకూరి రాజు భవన నిర్మాణ సంక్షేమ మండలి మండల అధ్యక్షులు రేణిగుంట్ల సాంబయ్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శనిగరపు సాహూ మాజీ సర్పంచ్ ఆరెపల్లి రాజయ్య సిపిఐ మండల నాయకులు శనిగరపు రాజకుమార్ ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ ఐక్యవేదిక కన్వీనర్ కో కన్వీనర్ జల్లి సారయ్య వేముల కృష్ణకర్ నాగయ్య ఆటో యూనియన్ నాయకులు మాటూరి శ్రీనివాస్ ఎండి మదర్ ఎల్కతుర్తి మండల బహుజన మహిళ కన్వీనర్ కొయ్యడ సునీత కోకన్వీనర్ దుర్గం శారద శ్రీలత వికలాంగుల సంక్షేమ మండలి ఎల్కతుర్తి మండల కన్వీనర్ అంబాల సంతోష్ ఇమ్మడి మాణిక్యం కె రాజేష్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగరపు వెంకటేష్ గద్దర్ జయంతోత్సవం ప్రత్యేకతను తెలియపరచుతూ ఎల్కతుర్తి మండల కేంద్రానికి గద్దర్ తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు పోరుబాట పాదయాత్రతో తెలంగాణ మారుమూల పల్లెల్లో పాదయాత్ర చేశాడు తెలంగాణ గుండె చప్పుడు ఎల్కతుర్తి మండల కేంద్రంలో 2012లో జూన్ 26న బహిరంగ సభలో మనతో కలిసి పాల్గొన్నాడు గద్దర్ నక్సలిజం సిద్ధాంతం కోసం తను తన ప్రాణాలను సైతం పోగొట్టుకునే అనేక సార్లు ప్రజల కోసం జీవించి బ్రతికి ప్రజల పక్షం రాజ్య హింసకు వ్యతిరేకంగా నక్సలిజాన్ని నమ్మి తన సర్వస్వం త్యాగం చేశాడు అంబేద్కర్ సిద్ధాంతం బుద్దిష్టుగా భారత రాజ్యాంగాన్ని పాసిస్ట్ బిజెపి టిఆర్ఎస్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా ప్రజల పక్షంగా తను మరణించే వరకు పోరాడాడు ప్రజా పోరులో ప్రజల పక్షం ప్రజా జీవితం తాను తనకంటూ ఏమీ ఆశించకుండా సమ సమాజ బహుజన సమాజం కోసం నిర్వీరామం కృషి చేసినాడు దొరల పాలన తెలంగాణ రాష్ట్రంలో పోవాలని ప్రజల పక్షంగా పోరాడినాడు కేంద్రంలో బిజెపి రైతులకు వ్యతిరేక చట్టాలు హక్కుల సంఘాలను తుదముట్టించుటకు పీడీ చట్టాలను కాసాయ కర్ణ పేరుతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను సమాధి చేసే కేంద్ర సర్కార్ బిజెపిని ఓడించాలని కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని కోరుకున్నాడు గద్దర్ సన్మానాలను సత్కారాలను అవార్డు రివార్డులను ఏనాడు స్వీకరించలేదు ఏ రోజు ఆశించలేదు ఇలాంటి చర్యలకు చాలా దూరం తను తన కుటుంబం సర్వస్వం త్యాగంతో జీవించినాడు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన హోదా స్థాయిని మరిచిపోయి దిగజారుడుగా గద్దర్ పై అనుచిత వాక్యాలు చేసిన వాటిని వెంటనే రద్దు చేసుకొని క్షమాపణ కోరాలి ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరిస్తున్నాం.

# ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు నివాళులు



**ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి ఎల్లా పోశెట్టి**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల ప్రధాన కార్యాలయము వేములవాడ నందు ప్రజాయుద్ధనౌక గద్దర్ జయంతి సందర్భమున గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించడం అయినది కళాకారులు గద్దర్ గీతాలను ఆలపించారు అనంతరం తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి ఎల్లా పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్యత దినోత్సవం జరుపు కున్నామని తెలియజేస్తూ గద్దర్ జీతాలను మనం ఎప్పుడూ గుర్తు చేసుకోవాలని తెలియజేస్తూ బండి వెనక బండి కట్టి 16 బండ్లు కట్టి ఏ బండ్ల వస్తావు కొడుకు నైజాము సర్కరోడా అంటూ వేల పాటలు పాడారని గుర్తుచేస్తూ మలిదశ పోరాటాన్ని మలుపులెన్నో తిప్పిన నన్ను కన్న తల్లులంటూ పల్లెల కలబోసిన పొడుస్తున్న పొద్దు మీద అంటూ ఎన్నెన్నో గీతాలను ఆలపించారని గుర్తుచేస్తూ గద్దర్ జయంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం పక్షాన మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల పక్షాన ఘనంగా నివాళులు అర్పించినది అన్నారు ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల విభాగం అధ్యక్షులు వారాల దేవయ్య జిల్లా సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాజేశం గౌడ్ గాయకులు వృతిరే రవి గౌడ్ రాజు రాజా రమేష్ వ్యాపారుల సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు కూర దేవయ్య కళాకారులు గరిగంటి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో పదవి విరమణ కార్యక్రమం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయ ప్రధానార్చకులు ఇన్చార్జి స్థానాచారి అప్పాల బీమా శంకర శర్మ ఆలయ పర్యవేక్షకులు బండారి తిరుపతిరావు జూనియర్ అసిస్టెంట్ కాసర్ల లక్ష్మయ్య వాచ్మెన్ హెల్పర్ రేగుల రవీందర్ లను శుక్రవారం ఆలయం సాంస్కృతిక కళామందిరం లో ఈవో శ్రీ కె.వినోద్ రెడ్డి సన్మానించి పదవీ విరమణ వీడ్కోలు ఘనంగా పలికారు అనంతరం అర్చకులు వేద పండితులు వేదోక్త ఆశీర్వచనంతో పాటు లడ్డు ప్రసాదం స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం ఆలయ ఉద్యోగుల సంఘం సభ్యులు, ఆలయ అధికారులు సన్మానించి సత్కరించారు ఈ సందర్భంగా వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఏఈఓలు శ్రావణ్ జయకుమారి ఏఈ రామకృష్ణ రావు పర్యవేక్షకులు వరి నరసయ్య గుండు నరసింహమూర్తి పూజిత శ్రీనివాస్ శర్మ గోలి శ్రీనివాస్ జూనియర్ అసిస్టెంట్ కూరగాయల శ్రీనివాస్ ఆలయ అర్చక బృందం సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారి భద్రత మాసోత్సవ ముగింపు సమావేశం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా రహదారి మాసోత్సవాల అవగాహన సదస్సులు దిగ్విజయంగా నిర్వహించడం జరిగిందని. జిల్లాలోని ఎమ్మెల్యే, ఎంపీ లతో మొదలుకొని గ్రామ ప్రజాప్రతినిధుల సహకారంతో, కామారెడ్డి కలెక్టర్ నుంచి మొదలుకొని అందరి ప్రభుత్వ అధికారుల భాగస్వామ్యతో.. విద్యార్థుల నుంచి మొదలుకొని హెవీ వెహికల్ డ్రైవర్స్ వరకు, ఆర్టీసీ డ్రైవర్స్ మొదలుకొని ఆటో డ్రైవర్స్ వరకు.. అన్ని వర్గాలవారిని కలుపుకొని అందరికి చైతన్యం కలిగించేల అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాం అని, రహదారి భద్రత ముగింపు సమావేశంలో జిల్లా రవాణా అధికారి కె.శ్రీనివాస్ రెడ్డి ఆర్.టి.ఏ. కార్యాలయం నందు సభను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వ్యాస రచన పోటీల విజేతలను, క్విజ్, డిబేట్,ముగ్గుల పోటీ విజేతలను, రోడ్ భద్రత మాసోత్సవలలో అత్యుతమ ప్రదర్శన చేసిన పోలీస్ కళాబృంద సభ్యులను మరియు రవాణా శాఖ సిబ్బందిని ప్రశంసాపత్రాలు, హెల్మెట్ ద్వారా సత్కరించారు. మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ జె. శ్రీనివాస్ ప్రసంగిస్తు రహదారి భద్రత ముగింపు సమావేశాలు సజావుగా జరగటానికి సహకరించిన ప్రతిఒక్కరికిపేరుపేరునాకృత్తతలు తెలిపారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వరంగల్ జిల్లాలోని భద్రకాళి అమ్మవారిని శుక్రవారం ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్గారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనను అర్చకులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు తనతో కార్తీక్ తదితరులున్నారు.

# వేములవాడ అర్బన్ బిఆర్ఎస్ నాయకుల ఆత్మీయ సమ్మేళంలో చల్మెడ



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ మండలం అగ్రహారం శ్రీ కన్వెన్షన్ లో వేములవాడ అర్బన్ బిఆర్ఎస్ నాయకుల ఆత్మీయ సమ్మేళంలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు బిఆర్ఎస్ కార్యకర్తలు స్థానిక ఎన్నికలలో విజయం సాధించిలని కాంగ్రెస్ ప్రజల్లో వ్యతిరేకత గురించి అర్బన్ గ్రామాలలో ప్రజల తెలిసేలా టిఆర్ఎస్ ప్రతి కార్యకర్త చేయాలని రానున్న రోజుల్లో మనకు మంచి రోజులు వస్తాయని తెలిపారు ఈ కార్యక్రమంలో అర్బన్ జెడ్పిటిసి మేకల రవి సేస్ డైరెక్టర్ హరిచరణ్ రావు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ మారుపాక మాజీ సర్పంచ్ స్వయంప్రభ చంద్రగిరి సర్పంచ్ రాజేష్ నాయకులు బాబు మహేష్ బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కన్యక పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవంలో పాల్గొన్న ఉప్పల




నీలగిరి వార్త ఎల్లారెడ్డి

శ్రీ కన్యక పరమేశ్వరి దేవాలయం అల్వాల్ దగ్గర నిర్వహించిన వాసవి కన్యక పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టిపిఎస్సీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త .ఈ సందర్భగా ఆయన ఆలయ నిర్మాణం కోసం 50 వేల రూపాయల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఆ వాసవి కన్యకా పరమేశ్వరి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ అల్వాల్ కమిటీ చైర్మన్ సిరిపురం ఆనంద్ బాబు ,అమర్ శ్రీనివాస్, రామ్ బాబు, పెద్ది రమేశ్, వీరేశం, గంగాధర్, గోలి వేణు గోపాల్, శ్రీనివాస్, బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సరుకులు తరలించే ట్రాలీ ఆటోలలో కూలీల తరలింపు

### ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు..



కూకట్ పల్లి జనవరి 31 నీలగిరి వార్త
ఆత్మకూర్ కామారం చౌల్లపల్లి అక్కంపేట పెంచికలపేట కేశవపురం ల గ్రామాల మధ్య సరుకులు తరలించే ట్రాలీ ఆటోలలో దినసరి కూలీలను తరలిస్తున్న కూడా స్థానిక పోలీస్ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వెళ్ళువెత్తుతున్నాయి.ట్రాలీ ఆటోలలో ప్రయాణాలు సాగిస్తున్న కూలీలకు పెద్ద ఎత్తున ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్న కూడా అవే ప్రయాణాలు కొనసాగించడం పట్ల పోలీస్ అధికారులు ఆర్ టి ఏ అధికారులు పట్టించు కోకపోవడం ప్రమాదాలకు దారి తీస్తుంది. సరుకు రవాణా వాహనాల్లో కుక్కేసి మరి కూలీలను తరలిస్తున్నారు మిరప పత్తి కూలీలను తరలిస్తున్నారు తరలిస్తున్న వాహనాలను కట్టడి చేయడంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని కేవలం పత్రాల తనికి అపరాధ రుసుములు వేయడంతోనే సరిపెట్టుకుం టున్నారని విమర్శలు ఉన్నాయి ప్రమాదాల పరంపర క్షేత్రస్థాయి పరిస్థితులను విశ్లేషించి దిద్దుబాటు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది పత్తి మిరప కూలీలతో పాటు విద్యార్థులను కూడా తరలిస్తున్న ట్రాలీ ఆటోలు ఆర్టిఏ అధికారులతో పాటు మండల స్థాయి పోలీస్ శాఖ ఎస్సైలకు వాహన తనిఖీ అధికారం ఉంది ట్రాలీ ఆటోల్లో ప్రయాణికుల తరలింపు నిషేధం వివిధ పత్రాల పరిశీలన చేసి తగిన కేసులు నమోదు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఇప్పటికైనా ఈ అంశాలపై దృష్టి సారించి ప్రయాణ భద్రత పాటించేలా కౌన్సిలింగ్ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఎన్నెపల్లిలో నూతనంగా శ్రీ గంగా మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన

### పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి
వికారాబాద్ మున్సిపల్ లోని ఎన్నెపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ గంగా మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ . అర్ధ. సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా వాటర్ ప్లాంట్ యజమాని ఎం. విజయ్ కుమార్ నులి ప్రశంసిస్తూ స్వచ్ఛమైన తాగునీటిని ప్రజలకు అందించాలని యువత స్వయం ఉపాధితో వ్యాపార రంగంలో అభివృద్ధి సాధించాలని అదేవిదంగా కష్టపడేతత్వం అలవాటు చేసుకోవాలని తెలియజేశారు... ఈ కార్యక్రమంలొ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకుడు చాపల.శ్రీనివాస్ ముదిరాజ్ ,ఎం డి రహీమ్,చింతల శేఖర్ , కాంగ్రెస్ పార్టీ యువనాయకులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



హయత్ నగర్ నీలగిరి వార్త (జనవరి 31) :
హయత్ నగర్ డివిజన్‌లోని వెంకటాద్రి నగర్ లో జరుగుతున్న నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి రోడ్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని భవిష్యత్తు కాలంలో కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ పరిశీలనలో బిజెపి మల్కాజ్‌గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ ,ఏఈ హేము నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్, మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ఢీ కొని వ్యక్తి మృతి

హయత్ నగర్ నీలగిరి వార్త (జనవరి 31):
ఆర్టీసి బస్సు బైక్ ను డీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన హయత్ నగర్ పోలీసు స్టేషను పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా రావి పహాడ్ కు చెందిన కుంచం అయిలయ్య (42), అనే వ్యక్తి శుక్రవారం సాయంత్రం తన బైకు పై కుంట్లూర్ నుంచి హయత్ నగర్ కు వెళ్లుత్తుండా కుంట్లూర్ చౌరస్తా చెంత ఎదురుగా అతివేగంగా అర్టీసి బస్సు %ూజూ29 ఓ%3523 దూసుకొచ్చి బైక్ ను డీ కొట్టడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

# పదవీ విరమణ సన్మానోత్సవం



నీలగిరి వార్త గరిడేపల్లి
మండల పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రాయని గూడెం కేశ గాని వెంకటేశ్వర్లు గత 40 సంవత్సరాల నుండి ప్రాథమిక సహకార సంఘంలో ఎన్నో సేవలు అందిస్తూ అందరి మన్ననలు పొంది శుక్రవారం రోజున పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ అధ్యక్షత వహించి మాట్లాడారు అనంతరం సంఘ సీఈవో నిడి గొండ కనకయ్య , సంఘ డైరెక్టర్లు మంగళగిరి కృష్ణ, చనగాని సాంబయ్య, బానోత్ సైదులు, జాల వీర స్వామి, కామల్ల సుకన్య ,బోల్లేపల్లి రామనాథం, పెమ్మ గాని వెంకటేశ్వర్లు, కడప రజిత, మరియు సిబ్బంది పాలెల్లి అంజయ్య , నకిరికంటి సాయిలు, హరీష్, శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.

# 3న శ్రీ పంచముఖి వారాహి పున ప్రతిష్ట.. పరమయోగి హర్షిత్ మహారాజ్

కూకట్ పల్లి జనవరి 31 నీలగిరి వార్త
వారాహి దేవి హిందూ మత నమ్మకాల ప్రకారం అమ్మవారి శక్తి రూపాలలో ఒకటి అని ఈమెను సప్త మాతృకలు ఒకాఆమెగా దశమహావిద్యలలో ఒకఆమెగా కొలుస్తారు అని పరమ యోగి హర్షిత్ మహారాజ్ తెలిపారు.ఈమె వారాహి పంది ముఖం కలిగి ఉంటుంది ఈమెను లక్ష్మీదేవి స్వరూపంగా కూడా కొందరు కొలుస్తారు అని లక్ష్మీదేవి రూపంగా కొలిచేటప్పుడు ఈమెను మనిషి రూపంలో పూజిస్తారు. అన్నారు. ఈమె వరాహ స్వామి నేపాల్లో ఈమెను వారాహి అంటారు. కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ పరిసర ప్రాంతమైన గాజులరామారం షిరిడీ హిల్స్ లో వారాహి అనుగ్రహ పీఠం ఉంది. దీనిని పరమయోగి హర్షిత్ మహారాజ్ ఆధ్వర్యంలో నడుస్తుంది. అదేవిధంగా తెనాలి పరిసర ప్రాంతమైన కొల్లిపర యందు స్వయంభుగా వెలసిన వారాహి మాత అనేక సంవత్సరాలుగా పూజలు అందుకుంటుంది. కొల్లిపర లో ఉన్న వారాహి పంచముఖి వారాహి గా ఫిబ్రవరి 3 నుండి పున ప్రారంభం కానుందని పరమయోగి హర్షిత్ మహారాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారాహి రూపం ఇంచుమించు వరాహమూర్తినే పోలి ఉంటుందని అమ్మవారి శరీరం నీలి మేఘవర్ణంలో ఉంటుందని ఈ తల్లి వరాహ ముఖంతో ఎనిమిది చేతులతో కనిపిస్తుందని అభయ వరద హస్తాలతో శంఖం పాశం వంటి ఆయుధాలతో



దర్శనమిస్తుందని ఆయన తెలిపారు గుర్రం సింహం పాము దున్నపోతు వంటి వివిధ వాహనాల మీద ఈ అమ్మవారి సంచరిస్తుందని లలితా దేవికి సైన్యాధిపతిగా వారాహి దేవిని వర్ణిస్తారని హర్షిత్ మహారాజ్ తెలిపారు. పురాణాల గురించి తెలిసిన వారికి శ్రీ మహావిష్ణువు వరాహ అవతారం ఒకటి అని హిరణ్యక్షుడిని సంహరించి వేదాలను కాపాడి భూమి ఉద్ధరిస్తాడు ఈ వరాహ స్వామి అని ఆయన తెలిపారు. వారాహి దేవిని పూజించడం వల్ల భక్తులకు శత్రుబాధ ఉండదని ప్రతికూలత అనారోగ్యం చెడు శక్తులు ప్రమాదాలు చెడు కర్మల నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుందని ఆయన తెలిపారు ఈ వారాహి పూజ ప్రతికూల శక్తులను నివారించడానికి ఉపయోగపడుతుందని వారాహి దేవి పూజను పూర్తి భక్తితో చేస్తే సంతోషం శత్రువులపై విజయం శ్రేయస్సు లభిస్తుందని స్వర్గలోక ప్రాప్తి కోరుకునేవారు వారాహి మాతను పూజించవచ్చని వారాహి దేవి ఆరాధన మనసును శుద్ధి చేస్తుందని సంకల్ప శక్తిని పెంచుతుందని వారాహి దేవి పూజ ఇంట్లో లేదా ఆలయంలో చేసుకోవచ్చని ఆయన తెలిపారు. వారాహి దేవి మాతృ కలలోని ఒకరు దేవి మహత్యం ప్రకారం లలితాంబిక దేవి ఒక అసురుడిని సంవరించడానికి ఎత్తిన అవతారమని ఈ క్రమంలోనే విశిష్ట అనే అసురుడితో పోరాటానికి ఆమె వారాహి దేవిని సృష్టించిందని ఆయన తెలిపారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని విగ్రహం ఫిబ్రవరి 3న కొల్లిపరలో సర్వ పూజలతో శ్రీ పంచముఖి వారాహి కొలువుతీరునుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పరమయోగి హర్షిత్ మహారాజ్ కోరారు.

# గద్దర్ అనేది ఒక పేరు కాదు అది ఒక కెరటం

### గద్దర్ పోరాడిన బాటలో బడుగు బలహీన వర్గాలకు ఆదర్శం

### శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి
గద్దర్ అనేది ఒక పేరు కాదు అది ఒక కెరటం, సమాజంలో జరుగుతున్న అన్యాయంపై పాట రూపంలో తిరగబడిన బల్లెం అని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కొనియాడారు.
వికారాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం తెలంగాణ సాంస్కృతిక సారథి, భాషా సాంస్కృతిక శాఖ సారథ్యంలో నిర్వహించిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ 77 వ జయంతి కార్యక్రమంలో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి లు గద్దర్



చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ గద్దర్‌తో రాజకీయ నాయకులకు సిద్దాంతాల మీద విభేదాలు ఉండవచ్చు, కానీ బడుగు, బలహీన వర్గాలకు న్యాయం కోసం గద్దర్ పోరాడిన బాట మాత్రం అందరికి ఆదర్శం అన్నారు. దొరతనాన్ని ఎదిరించి గజ్జె కట్టి పాట పాడినా, తెలంగాణ ఉద్యమానికి మద్దతుగా ఊరూరా తిరుగుతూ ప్రజలను చైతన్యవంతం చేసినా అది సమాజాన్ని మేల్కొలిపే ఉద్యమమే అన్నారు.ఈ తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు గద్దర్ ను స్మరిస్తూ పాడిన పాటలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రజా ప్రభుత్వం వచ్చాక గద్దర్ ను కళాకారుడిగా, తెలంగాణ ఆస్తిగా గుర్తించిందని తెలిపారు. సినిమా కళాకారులకు గద్దర్ అవార్డులను ప్రధానం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. గద్దర్ కుమార్తెను వెన్నెలను తెలంగాణ సాంస్కృతిక సారథిగా నియమించడం జరిగిందని తెలిపారు. పాట ఉన్నంత వరకు గద్దర్ మనందరి మనసులలో ఉంటారని సభాపతి పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఆర్డీవో వాసు చంద్ర, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, డిపిఆర్ఓ చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

### శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి
జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం వికారాబాద్ పట్టణంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ఉపయోగంపై అవగాహన, బైక్ ర్యాలీ స్పీకర్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సమావేశంలో సభాపతి మాట్లాడుతూ మంచి రోడ్డు సౌకర్యం ఉన్న ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతయాన్నారు. రోడ్లు అభివృద్ధికి ప్రతీకలని, ప్రపంచంలో అమెరికా తరువాత అత్యధికంగా రోడ్ల వ్యవస్థ ఉన్నది భారతదేశంలోనే అన్నారు. మారిన ఆధునిక కాలంలో ప్రజల కొనుగోలు శక్తి పెరగడంతో ఇప్పుడు ప్రతి ఇంట్లో బైక్ , కారులు ఉండడం సహజమని ఆయన అన్నారు. ప్రభుత్వాలు కూడా రోడ్లను బాగా విస్తరిస్తున్నాయని, సింగిల్ రోడ్డు డబుల్ రోడ్డుగా, డబుల్ ను ఫోర్ లైన్ గా, ఎక్స్ ప్రెస్ రోడ్లుగా విస్తరణ చేస్తున్నప్పటికీ రోడ్డు ప్రమాధాలు జరుగుతున్నాయని దీనికి కారణం వాహనం నడిపే వారి నిర్లక్ష్యంమే ఆయన తెలిపారు. వేగంగా నడపడం ముఖ్యం కాదని అప్రమత్తంగా, నిబంధనలు పాటిస్తూ నడపక పోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. రోడ్లు ఎంత పెద్దగా ఉన్నా డ్రైవింగ్‌లో క్రమశిక్షణ లేకపోతే యాక్సిడెంట్ లు,



ట్రాఫిక్ జాంలు సంభవిస్తాయని అన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ ఎల్లప్పుడూ ప్రమాదమే, వాహనం నడిపే వారితో పాటుగా రోడ్డు మీద వెళ్ళే ఇతరులకు కూడా ప్రమాదాలు జరగుతాయని, గత కొన్ని సంవత్సరాలుగా సెల్ ఫోన్ డ్రైవింగ్ తో యాక్సిడెంట్ లు బాగా జరుగుతున్నాయని ముఖ్యంగా యువకులు ఫోన్ మాట్లాడుతూ, వాట్సప్, ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్, ట్విట్టర్లు లు చూస్తూ ఏకాగ్రత లేక యాక్సిడెంట్ లకు గురవుతున్నారని అన్నారు. యాక్సిడెంట్ అంటే అది ఒక వ్యక్తికి సంబందించినది కాదు అది ఆ కుటుంబంపై ప్రభావం చూపుతుంది, పూడ్చలేని బాధ, కష్టం అని స్పీకర్ పేర్కొన్నారు. యూరప్, అమెరికా వంటి దేశాలలో ప్రమాధాలు తక్కువగా జరుగుతాయి, కారణం అక్కడ డ్రైవింగ్ చేసేవారు నిబందనలను ఖచ్చితంగా పాటిస్తారని , మన దేశంలో కూడా రోడ్డు నియమాలు, ట్రాఫిక్ రూల్స్ ఉన్నాయి. అయితే మనవాళ్ళు సరిగ్గా పాటించడం లేదని ,టూ వీలర్ నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్ దరించాలని స్పీకర్ సూచించారు. సర్వే ప్రకారం బైక్ ప్రమాదాల మరణాలలో 70 శాతం తలకు దెబ్బ తగలడంతోనే మరణిస్తున్నారని, హెల్మెట్ వాడితే ఈ మరణాలను తగ్గించవచ్చని అదేవిదంగా కారు నడిపే వ్యక్తే కాదు కారులో ప్రయాణిస్తున్న అందరు సీట్ బెల్ట్ లు దరించాలన్నారు. సీట్ బెల్ట్ దరిస్తే కారు యాక్సిడెంట్ కు గురైనా, బోల్తా పడినా వెం టనే ఎయిర్ బెలూన్‌లు తెరుచుకుని అందులోని వారిని రక్షిస్తాయాన్నారు. విద్యార్థులకు చిన్నప్పటి నుండే రోడ్డు భద్రతపై అవగాహన కల్గించాలని , ట్రాఫిక్ నిబంధనలు పాటించడం మనందరి భాద్యత అని అప్పుడే ప్రమాధాలు జరగకుండా నివారించవచ్చని ఆయన తెలిపారు. సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తో పాటు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి లు అవగాహన సమావేశ అనంతరం స్వయంగా బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్డు రవాణా అధికారి వెంకట్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ జాఫర్, ఆర్డీవో వాసు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు సమస్య నుండి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త
డివిజన్ అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు పోతున్నామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. నల్లగండ్ల చెరువు నుండి బిహెచ్ ఈ ఎల్ చౌరస్తా ఇండియన్ గ్యాస్ గోడౌన్ నాలా వరకు అండర్ లో భాగంగా రూ. 28 కోట్లు 45 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపట్టబోయే ఓపెన్ డ్రైన్ బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం పనులకు గౌరవ పిఏసీ ఛైర్మెన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరేఖపూడి గాంధీ , సంబంధిత జిహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి శిలాఫలాకాన్ని ఆవిష్కరించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . అనంతరం సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదములను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నాలాల విస్తరణ పనులతో



లోతట్టు, ముంపు ప్రాంతాలకు శాశ్వత ఉపశమనం అని పేర్కొన్నారు. బాక్స్ డ్రైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి రాబోయే వర్షాకాలం లోపు పరిసర ప్రాంతవాసులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గంగాధర్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు డిఈ ఆనంద్, ఈఈ దుర్గా ప్రసాద్, డిఈ రాజు, ఈఈ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు దుర్గం వీరేశం గౌడ్, చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, కాశిమ్ సార్, జయంత్ కుమార్ సార్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ కవిత గోపాల కృష్ణ, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, వార్డ్ మెంబర్ పర్వీన్ బేగం, సీనియర్ నాయకులు రాంచందర్, జనార్ధన్ రెడ్డి, పద్మారావు, గోవింద్ చారీ, నర్సింహా రెడ్డి, గోపాల్ యాదవ్, నారాయణ, రాజ్ కుమార్, పవన్, సుధాకర్ చారీ, బస్వయ్య, మల్లేష్ యాదవ్, రమణ, నటరాజ్, అహ్మద్, రహీం, సయ్యద్ నయీమ్, వెంకటేష్, నరేందర్, కుటుంబరావు, రవి, వినయ్, యాదగిరి, ఫక్రుద్దీన్, కిరణ్, ముంతాజ్ బేగం, తదితర స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి



### మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్, 44వ వార్డు కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్

నీలగిరి వార్త, సూర్యాపేట:-
వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని, నాణ్యమైన బ్రాండెడ్ దుస్తుల అమ్మకం ద్వారా మంచి పేరు సంపాదించాలని మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నాడు 44 వ వార్డులో కొత్త బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన ఆర్ లియన్ న్యూ ట్రెండ్స్ వస్త్ర దుకాణాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం రద్దీగా వుండే ఎంజి రోడ్ లో యువత మరియు పిల్లల కోసం ఆధునిక బ్రాండెడ్ షోరూం ప్రారంభించడం హర్షణీయమని అన్నారు. వ్యాపార వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా వుంటుందని అన్నారు. ఈ సందర్భంగా టౌన్ ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ షోరూం యజమానులు వ్యాపారంలో అంచెలంచెలుగా ఎదగాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా పట్టణంలోనే షోరూం ఏర్పాటుచేయటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎడ్ల వీరమల్లు గంగా భవాని, దుకాణ యజమానులు అక్కినపల్లి జానకిరాం, బత్తుల సుభాషిణి రెడ్డి, రేపాల సుధీర్ రెడ్డి, రేపాల దేవేందర్ రెడ్డి, ఎల్గూరి వెంకటేశం గౌడ్, కొప్పుల రాంరెడ్డి, జంగిలి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రి నందు రోగులకు అల్పాహారం పంపిణీ

### శ్రీ భానుపురి సేవా బ్రందం ఆధ్వర్యంలో పంపిణీ

నీలగిరి వార్త, సూర్యాపేట:-



ప్రముఖ పారిశ్రామిక వేత్త సుధాకర్ పిసిసి వ్యవస్థాపకులు స్వర్గీయ మీలా సత్యనారాయణ 94 వ జయంతి సందర్భంగా సూర్యాపేట ఏరియా ఆసుపత్రి నందు పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ భానుపురి సేవా బ్రందం సభ్యులు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ మీలా సత్యనారాయణ సుధాకర్ పివిసి సంస్థను స్థాపించి వందలాది మందికి ఉద్యోగాలు, ఉపాధి కల్పించారని అన్నారు. మారుతి విద్యానికేతన్ స్థాపించి, గిరిజన విద్యార్దులకు నాణ్యమైన విద్యను అందించారని, సుధాబ్యాంకును స్థాపించారని కొనియాడారు. సుధాబ్యాంకు చిన్న వ్యాపారులకు రుణాలు అందజేస్తూ సహకార బ్యాంకు లకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. మీలా సత్యనారాయణ జయంతి సందర్భంగా ఏరియా ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చే రోగులకు, వారి సహాయకులకు అల్పాహారం పంపిణీ చేయడం సంతోషంగా వుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో భానుపురి సేవా బ్రందం సభ్యులు శ్రీరంగం రాము, జూలకంటి నాగరాజు పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావుకి ఘనంగా సన్మానం



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్

హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో శుక్రవారం రోజున హుజూరగర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు కి .రాష్ట్ర మాజీ ఐటి అండ్ మున్సిపల్ శాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు. సూర్యాపేట శాసనసభ్యులు మాజీ విద్యుత్ శాఖ మాత్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా సన్మానం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలను రూపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



దేవరకొండ నీలగిరి వార్త

విద్యార్థుల వ్యక్తిగత సామాజిక జీవితాలను రూపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమనిదేవరకొండ శాసన సభ్యులునేనావత్ బాలు నాయక్ అన్నారు.దేవరకొండ మండల పరిధిలోని కొమ్మేపల్లి గిరిజన గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏకుల రఘురాం పదవి విరమణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ సుమారు ముప్పై నాలుగు సంవత్సరాలుగా అంకిత భావంతో పనిచేస్తూ వేలాది మంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఆయన చూపిన చొరవను అభినందించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల వ్యక్తిగత ఎదుగుదల,అదేవిధంగా జీవితంలో ఉన్నతమైన నిర్ణయాలు తీసుకోవడంలో గొప్పగా మార్గనిర్దేశం చేస్తారని అన్నారు. ఉపాధ్యాయుల ప్రవర్తన, విలువలు, పనితీరుతో విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలు ఏర్పరచుకోవడంలో ప్రేరేపిస్తాయని గుర్తు చేశారు. ఒక మంచి ఉపాధ్యాయుడు నిరంతరం నేర్చుకుంటాడని, జీవితాంతం విద్యకు విలువ ఇవ్వడానికి విద్యార్థులకు ఒక ఉదాహరణగా నిలుస్తాడని అన్నారు.గొప్ప ఉపాధ్యాయుడు కేవలం సబ్జెక్టులను బోధించడమే కాదు విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో ప్రధానపాత్ర పోషిస్తాడని అన్నారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,గురుకుల ఆర్.సి.ఓ. బలరాం నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

**శుక్రవారంతో ఐదు రోజులపాటు ముగిసిన ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు**

**పెద్ద ఎత్తున తరలి వచ్చిన ఆర్యవైశ్య ప్రముఖులు**

**ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారికి మొక్కులు తీర్చుకున్న మహిళలు**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

లోక పావని శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. మొట్ట మొదటిసారిగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, వాసవి మాలాధారణ కమిటీ ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు ఏర్పాటుచేసిన కార్యక్రమాలు శుక్రవారం ఐదవ రోజు పూర్ణాహుతి తో ముగిసాయి. ఈ సందర్భంగా శ్రీ వాసవి మాతకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. 102 గోత్రీకులచే హెూమము, మహాపూర్ణ హుతి నిర్వహించారు. మహిళల పెద్ద ఎత్తున తరలివచ్చి ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి మాతకు ముడుపులు సమర్పించుకున్నారు. అమ్మవారికి చీరలు, రవిక ముడుపులు, ఒడి బియ్యం పోసి చల్లగా చూడాలని కోరుకున్నారు. అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవము సందర్భంగా ఊహించిన రీతిలో పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో దేవాలయం కిటకిటలాడింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాలయం మాలాధారణ కమిటీ అన్ని ఏర్పాటు చేసింది. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులందరికీ తది యరాధన కార్యక్రమం నిర్వహించారు.

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, శ్రీ వాసవి మాల ధారణ కమిటీ, అన్ని వాసవి క్లబ్బుల ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేవాలయ ఉపాధ్యక్షులు సింగిరి రవీందర్, ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు, కోశాధికారి పోలా రాధాకృష్ణ శ్రీ వాసవి మాలా ధారణ కమిటి నిర్వాహకులు పబ్బతి వేణుమాధవ్ ,కలకోట లక్ష్మయ్య, ఈగా దయాకర్ ,కక్కిరేణి శ్రీనివాసు , తోట శ్యామ్ , గుండా శ్రీధర్, రాచర్ల కమలాకర్, చల్లా లక్ష్మి కాంత్ ,వెంపటి శబరి,యామా సంతోష్, రాచకొండ శ్రీనివాసు, నూక రవి, రుద్రంగి రవి, మంచాల శ్రీనివాస్, గుమ్మడవెల్లి శ్యామ్, వెంపటి రవి తేజ, దేవర శెట్టి సత్యనారాయణ, బజ్జూరి శ్రీనివాసు, జూలకంటి నాగరాజు, శ్రీరంగం రాము, కలకోట అనిత, బిక్కుమళ్ళ లక్ష్మి, పబ్బతి వసంత,దేవర శెట్టి ఉమా రాణి, రాచకొండ జ్యోతి,తేడ్ల పల్లవి, మిట్టపల్లి రమేష్ శ్రీదేవి, గుండా ప్రేమ లత, మొరిశెట్టి నివేదిత, తదితరులు పాల్గొన్నారు.



## నిత్య కృషివలుడు మీలా చకిలం రాజేశ్వరరావు

**పిసిసి అధికార ప్రతినిధి**

**అవిశ్రాంత పారిశ్రామికుడు మీలా**

**కక్కిరేణి శ్రీనివాస్**

**మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్**



నీలగిరి వార్త, సూర్యాపేట:-

జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మీలా సత్యనారాయణ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పిసిసి అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, శ్రమయేవ జయతే అనే సిద్ధాంతాన్ని నమ్మి సుధాకర్ పివిసి పైపుల కంపెనీని స్థాపించి అనతికాలంలోనే పెద్ద పారిశ్రామికవేత్తగా ఎదిగి, రెండు సార్లు సూర్యాపేట పట్టణ పురపాలక సంఘం చైర్మన్ గా పనిచేసి, పట్టణ అభివృద్ధి కి కృషి చేసి, చివరిదాకా కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి పరితపించారని అన్నారు. ప్రతిష్ఠాత్మక రాష్ట్రపతి అవార్డును పొందారని కొనియాడారు. స్వర్గీయ మీలా జయంతి సందర్భంగా వారిని ఘనంగా స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, మాజీ కౌన్సిలర్ రాపర్తి శ్రీను, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు రుద్రంగి రవి, నాగుల వాసు, సేవదాల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, జిల్లా కాంగ్రెస్ నాయకులు గార్లపాటి వెంకట్ రెడ్డి, పందిరి మల్లేష్ గౌడ్, సాజిత్, దంతాల సాయి నవీన్,ఇగ్రార్ అహ్మద్, మధుకర్ రెడ్డి,కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కన్యాకాపరమేశ్వరి మాత అమ్మవారి శోభాయాత్ర



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్.

శ్రీ వాసవీ మాత అమ్మ వారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజున శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు ఆర్యవైశ్యులు మహిళలు పసుపుపచ్చ చీరలు ధరించి పురుషులు సంప్రదాయ దుస్తులు ధరించి పెద్ద ఎత్తున శోభాయాత్రలో పాల్గొన్నారు ఉదయం గోత్రాలతో అమ్మవారికి పంచామృతాభిషేకము శోభాయాత్ర కన్యాకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం నుండి బయిలుదేరి ఇందిరా చౌక్ వరకు మహిళా కోలాటాల తో,అన్నమయ్య భజనా బృందం భజనలతో ఆట పాటలతో ఊరేగింపు జరుపుకొని తిరిగి సత్రం వరకు చేరుకొని అమ్మవారి కి మహిళలతో కుంకుమార్చన తదుపరి పుష్పాలతో సహస్ర నామార్చన,కలశ స్థాపన ,నవగ్రహ స్థాపన తదుపరి వాసవీ హెూమం ,పూర్ణాహుతి ,మంగళ నీరాజనం తదుపరి ఆర్యవైశ్య సోదర సోదరీ మణులందరు పాల్గొని తీర్థ ప్రసాదములు తీసుకొని అమ్మవారి కృపకు పాత్రులు అయినారు , మధ్యాహ్నం అమ్మవారి అన్నప్రాదములు స్వీకరించినారు ఈ కార్యక్రమం లో అధ్యక్షులు ఓరుగంటి నర్సింహా రావు, వైస్ ప్రెసిడెంట్ మాజీ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వర రావు , వర్తక సంఘము అధ్యక్షులు నీరుమళ్ళ నర్సింహా రావు, మాశెట్టి అనంతరాములు, ఉప్పాల రమేష్ , ఆంజనేయు స్వామి దేవస్థానం అధ్యక్షులు పొలిశెట్టి వెంకటేశ్వర్లు, గెల్లి విద్యాసాగర్ , కుక్కడుపు కోటేశ్వరరావు, బచ్చు రామారావు, అశోక్, నారాయణ రావు,జూలకంటి ఊపేందర్,గౌరి, సత్యనారాయణ. రాములు.మహేష్. శ్రీనివాస్ , అనంతరాములు ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు వంకాయల పద్మావతి, ఆరేటి వెంకటలక్ష్మి , వాసవి క్లబ్ అధ్యక్షులు కరాలపాటి పాపారావు , కార్యదర్శి వీరవెల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు వాసవి వనిత లెజెండ్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పొలిశెట్టి ఝాన్సీరాణి,ప్రవలిక కోశాధికారి కొండాలీల ,శోభారాణి, రాజ్యలక్ష్మి. ఇందిర. పద్మావతి ఆర్యవైశ్య మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



దేవరకొండ నీలగిరి వార్త

శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా దేవాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం తెల్లవారుజామున అమ్మవారపు అభిషేకాలు అర్చనలు నిర్వహించరు. పంచ అభిషేకాల పాటు 102 మంది మహిళలచే లలిత సహస్రనామ కుంకుమార్చన నిర్వహించారు. అగ్నిగుండ ప్రవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆరాధించిన పుణ్యఫలం కలుగునని శుభప్రదమైన శుక్రవారం అమ్మవారిని కొలిచిన భక్తులకు కోరిన కోరికలు నెరవేర్చునని తెలిపారు. పెద్ద ఎత్తున హాజరైన మహిళా భక్తులు దేవాలయంలో భజనలు కీర్తనలతో అమ్మవారిని కొలిచి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు విద్యా ప్రాప్తి కలగజేయాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా హాజరైన భక్తులకు దేవాలయ ప్రధాన అర్చకులు తీర్థప్రసాదాలు అందించడంతోపాటు అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చీదేళ్ల వెంకటేశ్వర్లు గౌరవ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి కొత్త సుబ్బారావు ,నీల సంజీవ ఇమ్మడి భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాతంగి లచ్చయ్య జ్ఞాపకార్థండప్పుల పంపిణీ

**కలకోవ గ్రామంలో డప్పులు అందజేస్తున్న**

**బి.ఎస్.పి.కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్**

**మాతంగి ఏసుబాబు"కుటుంబసభ్యులు**



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి31

మునగాల: మండలపరిధిలోని, కలకోవ గ్రామంలో మాతంగి లచ్చయ్య జ్ఞాపకార్థ వారి కూతురు పాతకోట్ల సరిత లచ్చయ్య, వారి కుమారుడు మాతంగి ఏసుబాబు చేతుల మీదగా ఎమ్మార్పీఎస్ కలకోవ గ్రామశాఖ వారికి శుక్రవారం 10 డప్పులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాతంగి ఏసుబాబు మాట్లాడుతూ,మానాన్న గారికి జ్ఞాపకార్థంగా ఈ కలకోవ గ్రామంలో డప్పుకులు ఇవ్వడం చాలా సంతోషంగాఉందని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఎమ్మార్పీఎస్ సంఘానికి సాయ సహకారాలు అందించాలనివారు ఈసందర్భంగా కోరారు,మునుముందు మంచి కార్యక్రమాలు చేయడానికి ముందు ఉంటానని ఈ సందర్భంగావారు తెలిపారు, మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు లక్ష డప్పుకులు వేల గొంతులు భారీ బహిరంగ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహణలో భాగంగా ఈడప్పులు అందజేయడం,మాకుటుంబం తరపున ఎమ్మార్పీఎస్ కు జాతి పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు.ఈసందర్భంగా మాతంగిఏసుబాబు,కు వారి కుటుంబసభ్యులకు కలకోవ ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండలఉపాధ్యక్షులు గద్దల అశోక్ మాదిగ, డప్పుకు మాస్టర్ లంజపల్లి కోటయ్య, మునగలేటి వెంకన్న, చిర్రా గౌతం, పాతకోట్ల వికాస్, ఉప్పరి వంశీ, మునగలేటి మహేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త..

డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఎన్నికల అబ్జర్వర్.

షాపులు కూడా దూరంగా శుక్రవారం న్యూఢిల్లీ సిమపురి నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాజేష్ లిలోతీయ గారి గెలుపు ఖాయమని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ సిమపురి నియోజకవర్గ ఎలక్షన్ అబ్జర్వర్ అన్నారు . ఢిల్లీలో గత ప్రభుత్వంపై నిరాశ చెందిన ప్రజలు మార్పు కావాలని కోరుకుంటున్నారు అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వారు కూడా నమ్ముతున్నారు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ జోడొ యాత్రతో అందరి మనసుకు దగ్గరైనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే రావాలి మాకు మార్పు కావాలి అంటూ ఇక ప్రజలు కాంగ్రెస్ జెండాను గుండెకు హద్దుకుంటున్నారు అని, జాతీయ అధ్యక్షులు ఖర్గే అందరినీ సమన్వయం చేసి పార్టీ గెలుపు కోసం కృషి చేస్తున్నారని బిజెపి పార్టీ పైన ప్రజలకు నమ్మకం పోయిందని, బిజెపి నాయకులు మతాల మధ్యల చిచ్చు పెట్టి దేశ భవిష్యత్తును ఆందోళనకరంగా మారుస్తున్నారని రామకృష్ణ తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని అన్ని కులాలను మతాలను దేశాన్ని అభివృద్ధి చెందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ప్రజల ఆదరణ చూస్తుంటే కచ్చితంగా ఢిల్లీలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ సీమపూరి నియోజకవర్గ ఎలక్షన్ అబ్జర్వర్ ఆనందం వ్యక్తం చేశారు. ప్రచారంలో మహబూబాద్ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ నాయకులు శ్రీధర్ వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అక్షయ ఎంటర్ ప్రైజెస్ షాప్‌ను ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



దేవరకొండ నీలగిరి వార్త

చందంపేట మండల పరిధిలోని పోలేపల్లి స్టేజ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయ ఎంటర్ ప్రైజెస్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ,అక్షయ ఎంటర్ ప్రైజెస్ షాప్‌ను ప్రారంభించి, షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, కొంగ్ర శ్రీశైలం యాదవ్,నేరేడుగొమ్ము మండల పార్టీ అధ్యక్షులు లోకసాని కృష్ణయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్ప బస్వారెడ్డి,మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, మాజీ ఎంపీటీసీ కోతి యుగంధర్ రెడ్డి, గిరి యాదయ్య, మాజీ సర్పంచ్ పాప నాయక్, ఇప్ప సురేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, లోకసాని పద్మారెడ్డి, కుంభం నిరంజన్ గౌడ్, కుంభం సతీష్, కుంభం రామకృష్ణ, యువ నాయకులు బాబురాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రప్రభుత్వం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి



దేవరకొండ నీలగిరి వార్త

ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆర్యవైశ్య సంగం సాంస్కృతిక కార్యదర్శి నీల సంజీవ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తూ పెనుగొండ క్షేత్రంలోని శ్రీ వాసవి మాతకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాలు సమర్పించడం అభినందనీయమన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం వాసవి మాత ఆత్మార్పణ చేసుకున్న రోజును అధికారికంగా నిర్వహించి ఆర్యవైశ్యులను గౌరవించాలన్నారు. త్వరలో జరగబోవు మున్సిపల్ గ్రామపంచాయతీ, జిల్లా పరిషత్తులో ఆర్యవైశ్యులకు ఎక్కువ స్థానాల కేటాయించాలని కోరారు.

## ఘనంగా కన్యకాపరమేశ్వరి ఆత్మ దినోత్సవం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలో వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో కన్యకాపరమేశ్వరి ఆత్మ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు గల్లీ సంఘ పీఎస్టీలు మరియు ఆర్యవైశ్య నాయకులు పట్టణ అధ్యక్షులు మోటూరి శ్రీకాంత్, నూతన అధ్యక్షుడు మొగిలిపల్లి భూమేష్, గరిపెల్లి శ్రీధర్, కూర శ్రీనివాస్ మరియు యువజన సంఘం అధ్యక్షుడు వలిబిశెట్టి భాస్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వలిబిశెట్టి లక్ష్మీరాజ్యం, దోమకొండ శ్రీనివాస్ మరియు ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## గద్దర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గద్దర్ 77వ జయంతి ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో మంత్రివర్యులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ లతో కలసి ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..


## నూతన డిప్యూటీ తాసిల్దారుగా ఉసికల ఉపేందర్ బాధ్యతలు స్వీకరణ



ముదిగొండ నీలగిరి వార్త

ముదిగొండ మండల నూతన డిప్యూటీ తాసిల్దారుగా ఉసికల ఉపేందర్ బాధ్య తలు స్వీకరించారు. మండల తాసి ల్దార్ సునీత ఎలిజిబెత్ ను కలిసి నూతన బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కేంద్రంలో డిస్టిక్ యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్గ విధులు నిర్వహించి బదిలీపై ముదిగొండకు వచ్చారు. నూతన డిప్యూటీ తాసిల్దారును అభినందనలు తెలియజేశారు.

## రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధనఖర్‌ని కలిసిన ఎంపీ రవిచంద్ర



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,కే.ఆర్.సురేష్ రెడ్డి,దీవకొండ దామోదర్ రావు, డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి తదితరులు పార్లమెంటులో ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధనఖర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో ప్రారంభమైన విషయం తెలిసిందే. పార్లమెంట్ ఉభయ సభల సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగం ముగిసిన తర్వాత ఎంపీలు రవిచంద్ర, సురేష్ రెడ్డి, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డిలు రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధనఖర్ ను మర్యాదపూర్వకంగా కలిసి కొద్దిసేపు ముచ్చటించారు.

## సిపిఐ నాయకులపై కేసు కొట్టివేత



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 31:

విధులకు ఆటంకం కలిగించారని 16 మంది సిపిఐ నాయకులపై పెట్టిన కేసును ఖమ్మం అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఏపూరి బిందుప్రియ శుక్రవారం కొట్టివేశారు. 2014 సంవత్సరంలో మమత సమీపంలోని సాగర్ కాలువ కట్టలపై పేదలు ఏర్పాటు చేసుకున్న గుడిసెలను పోలీసులు అక్రమంగా తొలగిస్తున్న సమయంలో సిపిఐ నాయకులు అడ్డుకున్నారని తమ విధులకు ఆటంకం కలిగించారని అప్పటి పోలీసులు కేసు నమోదు చేశారు. పూర్తి విచారణ తర్వాత కేసును కొట్టివేశారు. ఈ కేసులో ఉన్న సిపిఐ సీనియర్ నాయకులు మేకల సంగయ్య, ఎన్. రమాదేవి లు మరణించగా మిగిలిన వారిని నిర్దోషులుగా తేల్చారు. ఈ కేసులో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, నగర కార్యదర్శి ఎస్కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, జక్కుల లక్ష్మయ్య, ఉపేందర్, ఎల్లయ్య, స్వర్ణ ప్రశాంత్, జి. రవి, -ఎ. శివ, సామ్రాజ్యం, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు. ఓరుగంటి శేషగిరిరావు ముద్దాయిల తరుపున వాదించారు.

## డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణికి శుభాకాంక్షలు తెలిపిన ఉద్యోగులు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బాహుబలి గా పద్ధతిగా మార్చాలి అన్న బాహుబలి కాశీబుగ్గ సర్కిల్ వరంగల్ మహానగర పాలక సంస్థ యందు డిప్యూటీ కమిషనర్ గా శ్రీమతి ప్రసన్నరాణి గారు బాద్యతలు స్వీకరించిన సందర్భంగా కాశీబుగ్గ సర్కిల్ నెం వన్ లోని మినిస్టరియల్ స్టాఫ్ ఉద్యోగులు మర్యాద పూర్వకంగా పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలిసిన వారిలో సూపరింటెండెంట్ %వీణ%. హబీబ్, సీనియర్ అసిస్టెంట్లు బొట్ల రమేష్, %జు%. ఇస్రాయిల్ మహేశ్వరి, జూనియర్ అసిస్టెంట్లు హేమలత, సుజాత, ప్రతిభ, హెల్త్ అసిస్టెంట్ చరణ్ కుమార్, చైన్మెన్ త్, అటెండర్లు ప్రవళ్ళిక, ప్రతిమలు సెక్యూరిటీ గార్డ్ రవికుమార్ లు కంప్యూటర్ ఆపరేటర్లు ప్రవీణ్, మరియు సతీష్ ఉన్నరు.

## ఐజేయు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు..



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా నర్సంపేట %హీరా=% ఫంక్షన్ హాల్ లో

ఐజేయు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఐజేయు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కోదాటి గోపాలకృష్ణ అధ్యక్షతన జిల్లా అధ్యక్షులు రామచందర్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శ్రీరాం రామచందర్ మాట్లాడుతూ జర్నలిస్టు సమస్యలను పరిష్కరించడంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) ముందుంటుందని ఆయన అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక సభ్యుడు సైనికుని లాగ పని చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్ర మంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్ర సాద్ ఉపాధ్యక్షులు జన్నుస్వామి కార్యవర్గ సభ్యులు బొమ్మ గాని సతీష్ మరియు జిల్లా నాయకులు పెరుమాండ్ల మధు సూదన్, కలికోట శ్రీధర్, కందుల శ్రీధర్, ఎండి బాబర్, నిమ్మకాయల నరేష్ ,తరాల రవితేజ, కుక్కమూడి గణేష్ ,సత్యనారాయణ, మోహన్,కిరణ్,జగదీష్, స్వామి ,ప్రశాంత్, ప్రసాద్ రెడ్డి, రమేష్ ,రాజు హరిప్రసాద్, చంద్ పాషా, శ్రీనివాస్,సోమేశ్వర్,మోహన్ , వికాస్, జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య ఆవిర్భావం.. క్యాలండర్ ఆవిష్కరణ

### ఈ సంఘం తెలుగు రాష్ట్రాల్లో నూతన వరవడి సృష్టించబోతుందని జూపూడి ప్రభాకర్




ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 31

ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య ఆవిర్భావం విద్యార్థి లోకానికి శుభ సూచకం అని దిగంబర్ కాంబ్లే. ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్ లో గల రామకృష్ణ ఫంక్షన్ హాల్ అంబేద్కర్ సభా ప్రాంగణంలో ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య ఆవిర్భావ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగినాయి. ఈ కార్యక్రమానికి పణితి రమేష్ బాబు అధ్యక్షత వహించగా మాల విద్యార్థి సంఘ నాయకులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనమండలి సభ్యులు జాతీయ మాల మహానాడు అధ్యక్షులు జూపూడి ప్రభాకర్ రావు, జాతీయ మాల మహానాడు అధ్యక్షులు గండమల్ల చెన్నయ్య, సమతా సైనిక్ దళ్ భారతదేశ ఉపాధ్యక్షులు దిగంబర్ కాంబ్లే ముఖ్యులుగా హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనమండలి సభ్యుడు జూపూడి ప్రభాకర్ రావు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలకు విద్యార్థి సంఘాలు ఉన్నప్పటికీ జాతిని మేల్కొల్పే భాగంలో మాల విద్యార్థులు హాస్టల్లో, గురుకులాల్లో చదువుకున్న వారు ఎవరైతే ఉన్నారో వారు గొప్ప ఆలోచన తోటి వారి యొక్క ఆలోచనలో నుంచి పుట్టినటువంటి ఈ ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య ఒక తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా తెలుగు రాష్ట్రాలలో వారి యొక్క సేవలు ఉపయోగపడాలని అభిలాసించారు. సమయం నగదు మేధో సంపతి ఈ మూడింటిలో ఏదో ఒకటి తన జాతి కోసం కేటాయించినట్లయితే ఈ సమాజంలో ఆ జాతి మనుగడ ఎంతో బాగుంటుందని అభివర్ణించడం జరిగింది . అదేవిధంగా ప్రతి మనిషి తన జీవితంలో చదువు అనే ఆయుధాన్ని ముందు పెట్టుకున్నట్లైతే విజ్ఞాన ఘనిని ఆస్వాదించినట్లయితే తను అనుకున్న లక్ష్యాలు తను అనుకున్న మైలురాళ్లు దాటే అవకాశం ఉందని పేర్కొన్నారు. సమతా సైనిక్ దళ్ దేశ ఉపాధ్యక్షులు దిగంబర కాంబ్లే మాట్లాడుతూ మాల జాతి ఔన్నత్యాన్ని మాల జాతి పౌరుషాన్ని మాల జాతి చరిత్రను చాలా చక్కగా వివరిస్తూ ఈ యొక్క తన జాతిని తన జాతి యొక్క పూర్వపరాలను విద్యార్థి దశనుంచే తెలుసుకొని జాతిలో గొప్ప వ్యక్తులుగా పేరు పొందాలని తద్వారా సమాజానికి ఉపయోగకరంగా ఉండాలని పేర్కొన్నారు.

మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య మాట్లాడుతూ మనువాదులతో ఫొత్త పెట్టుకున్న మందకృష్ణ మాలల మీద విషం చిమ్మటం మానుకొని, 341 అధికరణ ద్వారా రాజ్యాంగ సవరణ చేసుకొని మీకు చేతనైతే నీ మోడీతో పార్లమెంట్లో చట్ట సవరణ చేపించుకో కానీ మాలల మీద విషయం చిమ్మితే ఖబర్దార్ అంటూ తీవ్రంగా ద్వాజమెత్తారు. చదువుకుంటే ఉద్యోగాలు వస్తాయి కానీ మళ్లీ నీ జాతిని డప్పు కొట్టే కాడికి తీసుకెళ్లి ఉద్యోగాలు రాలేదని ముసలి కన్నీరు కారుస్తూ జాతిని అడ్డం పెట్టుకొని నీవు ప్రజాక్షేత్రంలో ఎంతో కాలం మనగడం సాధించలేవని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ మాల మహానాడు ఉమ్మడి జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కోకన్వీనర్ పల్లా రాజశేఖర్, ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గుండేటి రమేష్, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాల జిల్లా నాయకులు జంగం లక్ష్మణరావు, ప్రసాద్, డా బి ఆర్ అంబేద్కర్ సంగం రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవికుమార్, ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య గౌరవ అధ్యక్షులు మర్రి ప్రకాష్, గార్లపాటి రవి, జి కృష్ణ, అధ్యక్షుడు దాసరి వీరబాబు, ఉపాధ్యక్షులు పనికి పాపారావు గండమల్ల ప్రభాకర్ రావు జాయింట్ సెక్రెటరీ పాలకుర్తి భాస్కర్, పనితీ రమేష్ బాబు నందికోల బాలకృష్ణ, బుర్రి నరసింహారావు ముత్తమాల ప్రకాష్ గోరంట్ల వెంకటేశ్వర్లు పూరేటి వెంకటేశ్వర్లు హరీష్ దామాల రామారావు గుజ్జు కృష్ణ వరికుటి మోహన్, కందుల చంద్రయ్య ఆటాపాట పాగి వెంకన్న, కొరివి దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక వైద్య పరికరాలతో సూపర్ స్పెషాలిటీలతో వైద్య సేవలందించాలి

### ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేయాలి

### కార్పొరేట్ ప్రైవేట్ హాస్పటల్ ఫీజుల దోపిడీని అరికట్టాలి

### పి వై ఎల్ పి ఓ డబ్ల్యు సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మం డిఎంహెచ్వో కార్యాలయం ముందు ధర్నా, వినతిపత్రం




ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 31

ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ హాస్పిటల్ బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ పి వై ఎల్ పి ఓ డబ్ల్యు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తలపెట్టింది. అందులో భాగంగా శుక్రవారం పి ఓ డబ్ల్యు-పి వై ఎల్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో వందలాది మందితో ఖమ్మం డిఎంహెచ్వో కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి అనంతరం డిఎంహెచ్ఓకి వినతిపత్రం అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరోమణి, పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వి రాకేష్ లు మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అందక పోవడంతో ప్రజలు తప్పని పరిస్థితిలో ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారని వారు అన్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. టెస్టుల పేరుతో, మందుల పేరుతో ఆపరేషన్ల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని వారు మండిపడ్డారు,డయాగ్నొస్టిక్ సెంటర్లపై మెడికల్ మాఫియా పై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని ,ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు.అలానే ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేసి ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఖాళీగా ఉన్న డాక్టర్స్ నర్సులు ల్యాబ్ టెక్నీషియన్ ఇతర సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలని అన్ని రకాల మందులు సదుపాయం అన్ని రకాల టెస్టులు స్కానింగ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలోనే సౌకర్యం కల్పించాలని. ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేసి జిల్లా ప్రధాన ప్రభుత్వ హాస్పిటల్లన్నీ ఆధునిక వైద్య పరికరాలతో సూపర్ స్పెషాలిటీలతో వైద్య సేవలందించాలి. వారు డిమాండ్ చేశారు లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోకినపల్లి లలిత ఆవుల మంగతాయి పి వై ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి భరత్ పి ఓ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు టీ ఝాన్సీ జిల్లా సహాయ కార్యదర్శి శోభ పి వై ఎల్ పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు లక్ష్మణ్ అరుణ్ సరోజిని నరసమ్మ ప్రమీల చైతన్య స్వాతి అనిత అలివేలు రమేష్ వెంకటేష్ రామారావు కనకరాజు ప్రమోద్ పాల్గొన్నారు.

## మాదిగల ఎస్సీ రిజర్వేషన్ అమలులో కాంగ్రెస్ దొంగాట

### ఖమ్మంలో విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర ఫైర్

### ఖమ్మం జిల్లా లోని రెండు అసెంబ్లీ స్థానాలలో మాలలకే కేటాయించిన కాంగ్రెస్

### అసెంబ్లీ స్పీకర్, కీలకమైన డిప్యూటీ సీఎం పదవులు సైతం మాలలకేనా . కాంగ్రెస్ కు సండ్ర ప్రశ్న..




ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 31

తెలంగాణ భవన్, జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం- ఎస్సీ రిజర్వేషన్ను అమలు చేసి మాదిగ సామాజిక వర్గాలను సామాజిక న్యాయం చేయాలన్న భారత సుప్రీంకోర్టు తీర్పును నిర్లక్ష్యం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ.- మాదిగలకు తీరని అన్యాయం చేస్తున్న దని సీనియర్ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ధ్వజమెత్తారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నేతలే పోటీ సభలు చేస్తున్నా పార్టీ పరంగా స్పందించడం లేదని - మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మండిపడ్డారు.

శుక్రవారం ఖమ్మం లోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ...-ఎస్సీ

వర్గీకరణ పై కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి కార్యాచరణ అమలు చేయడం లేదని విమర్శించారు.

సుప్రీం కోర్టు తీర్పును అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు- కానీ ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం లేదన్నారువర్గీకరణకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నేతలే పోటీ సభలు చేస్తున్నా పార్టీ పరంగా స్పందించడం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ వైఖరి చూస్తుంటే వర్గీకరణకు వ్యతిరేకమని భావించాల్సి వస్తుందని సండ్ర ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ దళిత వ్యతిరేక పార్టీగా భావించాల్సి వస్తుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు పదవులు ఇవ్వడం లేదనీ, రాష్ట్రంలో కీలకమైన డిప్యూటీ సీఎం పదవితో పాటు అసెంబ్లీ స్పీకర్ ఖమ్మం జిల్లాలోని రెండు ఎమ్మెల్యే స్థానాలను సైతం మాదిగలకు ఒక్కటి కూడా ఇవ్వకుండా ద్రోహం చేశారని మండిపడ్డారు కెసిఆర్ ప్రభుత్వంలో ఎస్సీ వర్గాల వారి ఉన్నతి కోసం దళిత బంధు, ఎస్సీ కార్పొరేషన్ నిధులు, 1025 గురుకులాలు, రెసిడెన్షియల్లు ఏర్పాటు చేయగాకాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాలు పై శ్రద్ధ వహించడం లేదని విమర్శించారు కెసిఆర్ దళితులకు అత్యంత ప్రాధాన్యమిస్తూ దళిత బంధు ఏర్పాటు చేసి 10 లక్షల రూపాయలు ఇచ్చారు కాంగ్రెస్ పాలన రాగానే దళిత బంధు, ఎస్సీ కార్పొరేషన్, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ లను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం నిర్మించి దేశానికే తలమానికంగా ఏర్పాటు చేస్తే, ఇవాళ ఆ విగ్రహానికి తాళాలు ధరించి ఉంచినది కాంగ్రెస్ ప్రభుత్వంరాష్ట్ర సచివాలయానికే అంబేద్కర్ పేరును పెట్టి దళితుల పట్ల ఉన్న కెసిఆర్ చిత్తశుద్ధిని ఈ తెలంగాణ ప్రజలు గమనించాలి. ఇందిరమ్మ ఇళ్లలో ఎస్సీ ఎస్టీ లకు అదనంగా లక్ష ఇస్తామని ప్రకటించి అమలు చేయడం లేదని ఆరోపించారుఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎకరం లోపు భూమి కలిగిన దళితులకు వర్తించేలా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం దళిత వ్యతిరేక చర్యలు మానుకోకపోతే బీఆర్ఎస్ పార్టీ మాదిగ జాతికి అండగా వుంటుందని హెచ్చరించారు.- ఎస్సీ వర్గీకరణ ను తక్షణమే అమలు చేసి ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో తమాషా పద్ధతిలో అమలు చేయాలని సండ్ర డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు, డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ లైబ్రరీ ఛైర్మన్ ఖమర్, మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, టౌన్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, నాయకులు శీలంశెట్టి వీరభద్రం, నాయకులు ఉద్యమకారులు బిచ్చల తిరుమల రావు, బొమ్మెర రామ్మూర్తి %ఉ% తదితరులు పాల్గొన్నారు.

## పదవీవిరమణ పొందిన పోలీసులకు సన్మానం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్. ఐ లు సారంగపాణి, రవీందర్, రమేష్, గోవర్ధన్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ అంబర్ కిషోర్ ఝా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మీసేవలను నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తాయని పదవీ విరమణ తర్వాత కూడా మీ గౌరవం తగ్గదని, ఆరోగ్యం శ్రద్ధ వహించాలని నిత్యం వ్యాయామం కొరకు కొద్ది సమయాన్ని కేటాయించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, సురేష్ కుమార్, ఏసీపీ పార్థసారథి, సురేంద్ర, ఆర్.ఐలు సతీష్ , శ్రీనివాస్ ఆర్. ఎస్. ఐ శ్రవణ్ తో పాటు పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులకుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## ఐజేయు డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీయూడబ్ల్యూజే ( ఐజేయు) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోదాటి గోపాల కృష్ణ అధ్యక్షతన జిల్లా అధ్యక్షులు రామచందర్ చేతుల మీదుగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి డైరీని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్ ఉపాధ్యక్షులు జన్నుస్వామి కార్య వర్గ సభ్యులు బొమ్మగాని సతీష్ మరియు జిల్లా నాయకులు పెరుమాండ్ల మధుసూదన్, కలికోట శ్రీధర్, కందుల శ్రీధర్, ఎండి బాబర్, నిమ్మకాయల నరేష్ ,తరాల రవితేజ, కుక్కమూడి గణేష్ ,సత్యనారాయణ, మోహన్,కిరణ్,జగదీష్,అమరేందర్, స్వామి,ప్రశాంత్,ప్రసాద్ రెడ్డి, రమేష్ ,రాజు హరిప్రసాద్, చంద్ పాషా,శ్రీనివాస్ ,సోమేశ్వర్,మోహన్ , వికాస్,జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## పోలీస్ క్రీడల్లో రాణించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏసీపీలు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కరీంనగర్ జిల్లా కేంద్రం జరువుతున్న రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ చెందిన ఏసీపీలు మధుసూదన్ అనంతయ్య, జితేందర్ రెడ్డి రాణించారు. ఈ క్రీడల్లో బ్యాడ్మింటన్ క్రీడలో 55 వయస్సు విభాగం డబుల్స్ లో జితేందర్ రెడ్డి - మధుసూదన్ జోడి బంగారు పతకాన్ని గెలుచుకోగా, బ్యాడ్మింటన్ 50 వయస్సు డబుల్స్ విభాగంలో జితేందర్ రెడ్డి - అనంతయ్య జోడి రజిత పతకాన్ని గెలుచుకోగా, టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీల్లో ఏసీపీ లు మధుసూదన్ - అనంతయ్య జోడీ కాంస్య పతకాన్ని గెలుచుకోగా, బ్యాడ్మింటన్ సింగిల్స్ లో జితేందర్ రెడ్డి కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు.ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తో పాటు జట్టు మేనేజర్ నాగయ్య ఏసిపిలకు కు అభినందనలు తెలియజేశారు.